17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 7 మార్చి 2024 : పేజీలు 11

## స్టాండింగ్ కమిటీలో

# 14 అంశాలకు ఆమోదం

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటి సభ్యుల కు మేయర్ సాదరంగా స్వాగతం పలికి మొక్కలను అందజేశారు. అనంతరం అధికారులు, స్టాండింగ్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటికి అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అని, నిర్మాణాత్మక, ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆవుల రవీందర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, కంది శైలజ, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, చింతల విజయ శాంతి, పొడవు అర్చన, ఫహద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ ఖాదిర్, మహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, రఫత్ సుల్తానా, షహీన్ బేగం, సబీహ బేగం పాల్గొన్నారు. మిగతా 2లో

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు

# సాధికారత కల్పించారు

### రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ మసీదు బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్' సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ , చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ , మహిళ మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డితో మిగతా 2లో



## సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం-5 ఏసిపిగా కెఎం కిరణ్‌కుమార్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనరేట్‌లోగల సి.సి.ఎస్.కార్యాలయంలోగల ఆర్థిక నేరాలకు సంబంధించిన విభాగం -5 (ఈ.ఓ.డబ్ల్యు. టీమ్-5) ఏ.సి.పి.గా కె.ఎం. కిరణ్‌కుమార్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా ఏ.సి.పి. కె.ఎం.కిరణ్‌కుమార్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

# మహిళా బిల్లు రాజకీయాలకు పరిమితం కావొద్దు

- తెలంగాణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంట్లో పాస్ అయిన మహిళా బిల్లులో బి. సి మహిళలకు ఉపకోటా, కల్పించాలని అప్పుడే బీసీ మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలు కరుణశ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మిగతా 2లో

# స్టాండింగ్ కమిటీలో 14 అంశాలకు ఆమోదం

**మొదటి పేజీ తరువాయి :**అధికారులు కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ వి డి ఎం ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు, స్నేహ శబరీష్, ఈ ఎన్ సి జియా ఉద్దీన్, సి ఈ లు దేవానంద్, కిషన్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా మాధురి, చంద్రకాంత్ రెడ్డి, జయరాజ్ కెన్నెడీ, యాదగిరి రావు, జోనల్ కమిషనర్లు హేమంత్, అభిలాష అభినవ్, రవికిరణ్, వెంకన్న, సునంద, ముకుంద రెడ్డి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజి డా.రాంబాబు, కార్యదర్శి దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు..** 1. స్టాండింగ్ కమిటీ సమావేశం తదుపరి సమావేశం బుధ వారం పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి గురువారం నిర్వహించుటకు కమిటీ నిర్ణయించడం జరిగింది. 2. జిహెచ్ఎంసి లో ప్రాపర్టీల, యుటిలిటీల గుర్తింపుకు జి.ఐ.ఎస్ బేస్డ్ సర్వే మ్యాపింగ్ అమలుకు ఆమోదం తెలిపింది. 3. కూకట్పల్లి మండలం ఎల్లమ్మ చెరువు నుండి డ్రైనేజీ గతంలో ప్రతిపాదించిన 1200 ఎంఎం డయా పైప్ లైన్కు మొత్తం 274.00 లక్షల మంజూరు కాగా అవే నిధులతో 1600 ఎంఎం పైవు లైన్ వేయుటకుఆమోదం తెలువుతూ కమిటీ ఆమోదించింది. 4. శేరిలింగంపల్లి మండలం నానక్ రాంగూడ రంగలాల్ కుంట వద్ద బ్యాలెన్స్ అభివృాఎద్ధి పనులు చేసేందుకు మెస్సర్స్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఏజెన్సీకి సి.ఎస్.ఆర్ కింద ఒక సంవత్సరం పాటు (1.04.2024 నుండి 31.03.2025) రెన్యువల్ కు ఎం.ఓ.యూ చేయుటకు కమిషనర్ కు అనుమతిస్తూ కమిటీ ఆమోదం 5. శేర్లింగంపల్లి మండలం హఫీజ్పేట్ కొత్తకుంట చెరువు వద్ద మిగులు అభివృాఎద్ధి పనులను చేసేందుకు మెస్సర్స్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఏజెన్సీకి సి.ఎస్.ఆర్ కింద ఒక సంవత్సరం పాటు (1.04.2024 నుండి 31.03.2025) పొడిగిస్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎం.ఓ.యూ చేయుటకు అనుమతిస్తూకమిటీ ఆమోదం. 6. కూకట్పల్లి మండలం మూసాపేట్ ముళ్ళ కత్వ చెరువు వద్ద అభివృాఎద్ధి మిగులు పనులను చేసేందుకు మెస్సర్స్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఏజెన్సీకి సి.ఎస్.ఆర్ కింద ఒక సంవత్సరం పాటు (1.04.2024 నుండి 31.03.2025) పొడిగిస్తూ, జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎం.ఓ.యూ చేయుటకు అనుమతి ఇస్తు కమిటీ ఆమోదం. 7. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి బర్లకుంట చెరువు పునరుద్ధరణ, నిర్వహణ కు సి.ఎస్.ఆర్ కింద (24) నెలల కాలవ్యవధిలో పనులు చేయుటకు మెస్సర్స్ ధృాఎవాన్ష్ ఆర్గనైజేషన్తో ఎం.ఓయూ చేయుటకు జిహెచ్ఎంసి కమిషనర్ కు అనుమతి నిస్తు కమిటీ ఆమోదం 8. శేరిలింగంపల్లి మండలం కొత్తగూడ నేరెళ్ల కుంట చెరువు పునరుద్ధరణ, నిర్వహణకు సి.ఎస్.ఆర్ కింద మెస్సర్స్ నిర్మాణ్ ఆర్గనైజేషన్ కు (24) నెలల కాల వ్యవధి కి ఎం.ఓ.యూ చేయుటకు జిహెచ్ఎంసి కమిషనర్ కు అనుమతి నిస్తు కమిటీ ఆమోదం 9. మూసారంబాగ్ మూసీ నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా (1) అలీ కేఫ్, అంబర్పేట్ నుండి మూసారాంబాగ్ స్పైస్ రెస్టారెంట్ వరకు, () ఆలీ కేఫ్ ఎక్స్ రోడ్, అంబర్పేట్ నుండి మూసారాంబాగ్ బ్రిడ్జి, అజామాబాద్ డివిజన్ కు యుటిలిటీల షిఫ్టింగ్ కోసం అంచనా వ్యయం మొత్తం రూ.3,97,32,391/- లను పరిపాలన అనుమతికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.10. చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా 31 ఆగస్టు 2023 నుండి 30 నవంబర్ 2023 వరకు జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయ నివేదిక ను కమిటీ ముందు ఉంచారు 11. చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా 31 డిసెంబర్ 2023 నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయ నివేదిక ను కమిటీ ముందు ఉంచారు. 12. చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా 31 జనవరి 2024 నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయ నివేదిక ను కమిటీ ముందు పెట్టారు. 13. ఎల్బీనగర్ సర్కిల్ బైరమల్గూడ చెరువు నుండి సరూర్నగర్ చెరువు వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణానికి రివైజ్డ్ అంచనా మేరకు (రూ.588.00 లక్షల ) అదనంగా రూ.10.52 లక్షల మొత్తం ( 598) మంజూరుకు కమిటీ ఆమోదం. 14. జిహెచ్ఎంసి పారిశుద్ధ్యం, అడ్వర్టైజ్మెంట్ పై రెండు అడ్ హాక్ కమిటీల ఏర్పాటుకు కమిటీ ఆమోదం తెలిపింది.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు సాధికారత కల్పించారు

**మొదటి పేజీ తరువాయి :**కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను, విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళా మూర్తులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్ హౌస్లో నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు. అత్యంత ముఖ్యమైన, శక్తివంతమైన మంత్రిత్వ శాఖలను మహిళలు కలిగి ఉన్నారన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన మంత్రి వర్గంలో ఉన్నారన్నారు. ఆమె గతంలో రక్షణ మంత్రిగా కూడా పని చేశారన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారత్ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారన్నారు. మహిళల ప్రమేయం, సాధికారత లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మోదీ గారు వేగంగా దేశాభివృాఎద్ధి చెందాలంటే రాష్ట్రాలు అభివృాఎద్ధి చెందాలి అని నమ్మే వ్యక్తి అని అన్నారు, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు. ఆయా రాష్ట్రాల్లో అభివృాఎద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి , ప్రధాన కార్యదర్శి సమతా , రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత , రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , నరేష్ , అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు , మహిళా మోర్చ కన్వీనర్ పద్మ జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు రాజకీయాలకు పరిమితం కావొద్దు

**మొదటి పేజీ తరువాయి :**

కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, విశారదన్, ఇందిరా శోభన్ లతో కలిసి ముఖ్యఅతిథి ఆర్ కృాఎష్ణయ్య మాట్లాడారు. మహిళా బిల్లు రాజకీయాలకు పరిమితం కావద్దని అన్నారు. దేశంలో మహిళలపై ఇంకా వివక్షణ కొనసాగుతూనే ఉందని వెల్లడించారు ఇది పోవాలంటే మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో మహిళలకు సగం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలు అక్షరాస్యతలో ముందుండాలని ఆకాంక్షించారు. మహిళల రక్షణకు 19 చట్టాలు ఉన్న, వేధింపులు ఆగడం లేదని వాపోయారు. మహిళలు చైతన్యం కావాలని చెప్పారు. విద్య, ఉద్యోగాలు, ప్రైవేటు రంగాల్లో మహిళా రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మద్యపానం, సినిమాలు మహిళల స్థితిగతులను శాసిస్తున్నాయని చెప్పారు. బీహార్లో మద్యపానం నిషేధించాక మహిళలపై దాడులు తగ్గాయని అన్నారు మేధావులు , సభ్య సమాజం మహిళల పట్ల జాగ్రత్తతో ఉండాలని అన్నారు. మహిళా దినోత్సవాన్ని ఏర్పాటు చేసిన కరుణశ్రీని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... మహిళలు ఆకాశంలో సగం... అవనిలో సగం ఉన్నారని అన్నారు. మహిళల అక్షరాస్యత పెరగాలని ,అప్పుడే మహిళలు తమ కాళ్లపై తాను నిలబడతారని అన్నారు. విశారదన్ మాట్లాడుతూ... వేల సంవత్సరాలుగా గ్రామాల్లో మహిళలు నిరాదరణకు గురవుతున్నారన్నారు. ఇది పోవాలంటే మహిళలే దేశాలను పాలించాలని, చట్టసభల్లో మహిళల సంఖ్య పెరగాలని అన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లను సగం వాటాకు పెంచాలని కోరారు. అనంతరం తెలంగాణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్ కృాఎష్ణయ్య ను ఘనంగా సత్కరించారు. చివరగా అధ్యక్షురాలు కరుణ శ్రీ మాట్లాడుతూ.. ఆర్ కృాఎష్ణయ్య లాంటి నాయకుల వల్లనే మహిళలకు హాస్టళ్లు, విద్యాలయాలు, రియంబర్స్మెంట్లు వచ్చాయని గుర్తు చేశారు. వారి పోరాటం వల్లనే చట్టసభల్లో 33% రిజర్వేషన్లు బీసీ మహిళలకు అమలవుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృాఎష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, మహిళా నాయకురాలు జయంతి ,దీపిక, నందగోపాల్, లావణ్య, కోట్ల శ్రీనివాస్ ,రాజేందర్, రాందేవ్ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డా. మార్కండేయులు

## నోవా మెడికల్, రీసర్చ్ సెంటర్ సేవలను వివరించిన వృక్షజీవి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన అంజిరెడ్డిని పర్యావరణ ప్రేమికుడు, వృక్షజీవి డా. మార్కండేయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సత్కరించి నోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారు సమాజానికి చేస్తున్న సేవలను వివరించారు. అనంతరం డాక్టర్ మార్కండేయులు సి.ఐ అంజిరెడ్డిని నోవా ఇనిస్టిట్యూట్కి రావాలంటు మార్యాదపూర్వకంగా ఆహ్వానించారు. సిఐని కలిసిన వారిలో డాక్టర్ మార్కండేయులుతో పాటు డాక్టర్ సయ్యద్ అలీ మెడికల్ కో ఆర్డినేటర్, డాక్టర్ నరే ష్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ కోసం టాయిలెట్స్ నిర్మించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ ను హిమాయత్ నగర్ డివిజన్లో నిర్మించాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, ఏఎంహెచ్వో జ్యోతిబాయలతో కలిసి డివిజన్లో టాయిలెట్స్ నిర్మించడానికి అనువైన రామ్ కోటి స్థలాన్ని కార్పొరేటర్ వారికి చూపించారు. ఈ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ కడితే డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ ,జాకి, ప్రియ, రాజ్ ,జైశ్వాల్, హితేష్ ,అఖిల్ ,తాహిర్ తదితరులు పాల్గొన్నారు

# ఫలితాలు వెంటనే విడుదల చేయాలి

## ఆయుష్ డాక్టర్ల సంఘం డిమాండ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఆయుష్ డాక్టర్ల రికట్మెంట్ నోటిఫికేషన్ ఫలితాల ఇంకా విడుదల కాకపోవడంతో.. నిరుద్యోగ ఆయుష్ వైద్యులు అసంతృాఎప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయుష్ వైద్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం 2022 జులై 5న జీవో నం.107 ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2023 జులై 7న మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రికట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తు తేదీలను కూడా 3 సార్లు పెంచింది. చివరిగా 2023 సెప్టెంబరు 31వరకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఆ తర్వాత రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో.. ఈ ప్రక్రియ నిలిచిపోయింది.ఎన్నికలకు ముందు అభ్యర్థులంతా.. ఎమ్ హెచ్ ఎస్ ఆర్ ఈ వాళ్లను కలిసినా సరైన స్పందన రాలేదు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి వివిధ శాఖల్లో పలు పోస్టుల్ని భర్తీ చేసినప్పటికీ ఆయుష్ విభాగంలో ఖాళీలు అలాగే ఉండిపోయాయి. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఆయుష్ అభ్యర్థులు నాలుగైదు సార్లు కలిశారు. ఫలితాల విడుదలపై ఆయన సానుకూలంగా స్పందించి.. మెడికల్ బోర్డు అధికారులకు స్వయంగా ఫోన్ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కానీ బోర్డు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎలాంటి ముందడుగు వేయలేదు. ఆయుష్ కమిషనర్ కూడా ఈ అంశంపై సానుకూలంగా స్పందించారు. అయినా కూడా రికట్ మెంట్ ప్రాసెస్ ముందుకు కదల్లేదు. దీంతో దాదాపు 10 వేల మంది ఆయుష్ నిరుద్యోగ డాక్టర్లు 9 నెలలుగా ఫలితాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అన్ని శాఖల్లో నియామకాలు జరుగుతున్నప్పటికీ.. ఆయుష్ శాఖలో మాత్రం ఎలాంటి కదలిక లేకపోవడంపై ఆయుష్ డాక్టర్ల సంఘం నిరాశకు గురవుతోంది. వెంటనే ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది.

# పిఓడబ్ల్యు సంధ్యను పరామర్శించిన కెఎస్ఆర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల మృాఎతి చెందిన నవ్య ప్రింటర్స్ అధినేత ఆర్.రామక్రిష్ణా రెడ్డి సహచరి, పివోడబ్ల్యూ అధ్యక్షురాలు వి.సంధ్యను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి బుధవారం హిమాయత్ నగర్ లోని ఆమె నివాసంలో పరామర్శించారు. ప్రజాస్వామికవాది, సౌమ్యుడు ఆర్.కె.ఆర్ మృాఎతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ, సంధ్యను ఓదార్చారు. శ్రీనివాస్ రెడ్డితో పాటు టీయుడబ్ల్యూజే నేత కె.విరాహత్ అలీ, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ లు పరామర్శించారు.

# సమస్త భారతావని మోడీజీ కుటుంబమే



## - బీజేపీ నాయకురాలు కరుణా గోపాల్ వర్తకవి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని 'మీ కుటుంబం ఎక్కడుంది' అని కాంగ్రెస్ నాయకులు అడుగుతున్నారని, సమస్త భారతావని ఆయన కుటుంబం అన్న విషయాన్ని గుర్తెరగాలని భారతీయ జనతా పార్టీ నాయకురాలు కరుణా గోపాల్ వర్తకవి హితబోధ చేశారు. నాంపల్లిలోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్లో ప్రధాని మోడీ నారీ పరివార్ పై బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1.4 బిలియన్ల జనాభా ఉన్న దేశం మొత్తం ఆయన కుటుంబమేనన్నారు. దేశంలో 70 కోట్ల మంది ఉన్న మోదీ మహిళా కుటుంబ సభ్యుల విషయం తెలుసుకోవాలన్నారు. మహిళలు ఆయన దృుఎష్టిలో ఉన్నతమైన, గొప్ప దృుఎష్టిని కలిగి ఉన్నవారన్నారు. ఇది ఆయన మాటల్లో చెప్పాలంటే విరాట్ విజన్ అన్నారన్నారు. 'దేశం స్టీరింగ్ వీల్ వద్ద కూర్చున్న స్త్రీలు' మహిళల నేతృఎత్వంలోని దేశాన్ని ఆయన ఊహించారన్నారు. గ్రామీణ మహిళలు లక్షాధికారులు కావాలని కలలు కంటున్నారని చెప్పారు. స్త్రీలను సంరక్షించడం, రక్షించడం అనే ఆయన దృుఎష్టి గర్భం (ఆడ పిండం) నుంచి చివరి వరకు రోడ్ మ్యాప్‌ను కలిగి ఉందన్నారు. మహిళల అత్యున్నత జీవన నాణ్యతకు 360 డిగ్రీల విధానమే నిదర్శనమన్నారు.మహిళల కోసం గత తొమ్మిదేళ్ళలో ఎన్నో చేశారన్నారు. 11 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారన్నారు. 10 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చారన్నారు. 60 శాతం జన్ ధన్ ఖాతాలు మహిళలు తెరిచేటట్టు ప్రోత్సహించారన్నారు. ఆ ఖాతాలలో 20 కోట్ల మంది మహిళలకు ముప్పై వేల కోట్లకు పైగా జమ అయ్యాయన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఇళ్లు మహిళల పేరు మీద నమోదు చేయబడ్డాయన్నారు. గర్భిణీలకు ప్రత్యక్ష ప్రయోజన కింద ఐదు వేలు జమ చేశారన్నారు. అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ద్రౌపధి ముర్ము భారతదేశానికి రాష్ట్రపతి, సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయ్యారని చెప్పారు. 33 శాతం రిజర్వేషన్లతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించబడిందన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడంలో భాగంగా పేదలకు మూడు కోట్ల ఇళ్లు నిర్మించారన్నారు. ఇవి మహిళల పేరు మీద నమోదు చేయించారన్నారు. దీంతో గృుఎహ హింసను తగ్గించగలిగారన్నారు. దేశ చరిత్రలో మొదటిసారి లింగ నిష్పత్తి పెరిగిందన్నారు. ఈ నిష్పత్తి 1021 బాలికలకు, 1000 బాలురుగా ఉన్నారన్నారు. విద్యలో మహిళల పెరుగుదల 30 శాతంగా ఉందన్నారు. మన దేశంలో ఎస్ టీ ఈ ఎం గ్రాడ్యుయేట్లలో 43 శాతం మహిళలు (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్) ఉన్నారన్నారు. అమెరికా, యూకే, జర్మనీ, ఫ్రాన్స్‌ల కంటే మన దేశమే ముందుందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మహిళల నీటి కష్టాలకు స్వస్తి పలికారన్నారు. 2014లో 3.23 కోట్ల ఉన్న కుళాయి కనెక్షన్లు, 2023లో 12 కోట్లకు చేరాయన్నారు. కుళాయి కనెక్షన్లలో దాదాపు 300 శాతం పెరుగుదల అన్నారు. 45 శాతం గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో ఒక మహిళా డైరెక్టర్ కలరన్నారు. ఒక రూపాయి శానిటరీ ప్యాడ్స్ 15 నుంచి 24 సంవత్సరాల మధ్య 77 శాతం బాలికలకు ఇచ్చారన్నారు. స్టాండ్-అప్ ఇండియాలో 83 శాతం పారిశ్రామికవేత్తలు మహిళలు అన్నారు.లఖపతి దీదీ పథకం ద్వారా నైపుణ్య శిక్షణ అందుతుందన్నారు. మూడు కోట్ల మంది మహిళలకు ఏటా కనీసం ఒక లక్ష సంపాదించడమే లక్ష్యమన్నారు. 2023 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 7.5 శాతం వడ్డీ రేటుతో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఆయ్మ్మాన్ భారత్ బీమా కవరేజీ అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు విస్తరించబడిందని తెలిపారు. స్త్రీ కార్మిక భాగస్వామ్యం రేటు 24 శాతానికి పెరిగిందన్నారు.డ్రోన్ దీదీ పథకం కింద గ్రామీణ మహిళలకు పొలాల మెరుగైన నిర్వహణ కోసం డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం సహాయక బృుఎందం (ఎస్ హెచ్ జీ) యునికార్న్‌లుగా మారాలని ఊహించారన్నారు. భారతీయ యునికార్న్‌లలో 15 శాతం 40 బిలియన్ల డాలర్లు (300, 000 కోట్లు) విలువైన మహిళలచే నాయకత్వం వహిస్తున్నాయని తెలిపారు.



వినయ్‌కుమార్‌కు అపూర్వ అవకాశంః బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌గా ఏ.వినయ్‌కుమార్ నియమించ బడటం జరిగింది.ఈమేరకు తనకు ఈ అవకాశం కల్పించిన ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కే.లక్ష్మణ్‌కు వినయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.రానున్నలోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు కృషిచేస్తానని ధీమా వినయ్‌కుమార్ పేర్కొన్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ,వినయ్‌కుమార్‌లు గాంధీనగర్‌లో అభివృద్ధికార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# నిజాం కళాశాలలో ప్రారంభమైన మైక్రోబయాలజీ జాతీయ సదస్సు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జీవశాస్త్ర రంగాల్లో పరిశోధనలు చేస్తూ నూతన ఆవిష్కరణలు చేయడం వల్ల విద్యా -ఉపాధి రంగాల్లో నే కాకుండా సమాజ వికాసానికి ఎంతో అవకాశం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. కే మహమూద్ పేర్కొన్నారు. మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో ఇన్నోవేషన్స్ ఇన్ మైక్రోబియల్ బయోటెక్నాలజీ : పయనీరింగ్ ది ఫ్యూచర్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. జాతీయ సదస్సుకు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె మహమూద్ మాట్లాడుతూ ... మారుతున్న కాలానుగుణంగా ప్రపంచ పోటీని దృుఎష్టిలో పెట్టుకుని విద్యార్థులే కాకుండా అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు నూతన విజ్ఞానాన్ని అందివుచ్చుకోవాలని కోరారు. నిరంతరంగా, నిత్య నూతనంగా ఆవిష్కరణలు చేయడానికి విద్యార్థులు అధ్యాపకులు పరిశోధనల్లో కొనసాగాలని సూచించారు. జీవశాస్త్ర రంగంలో హైదరాబాద్ హబ్ గా మారిందన్నారు. బ్రిటిష్ కౌన్సిల్ తో పాటు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని ఉన్నత విద్యా -పరిశోధనలో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతున్నదని ఇందుకు ముఖ్యమంత్రి కూడా ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విద్యాసంస్థలను గ్రేడింగ్ చేసే విధానంలో యుజిసి-న్యాక్ మార్పులను తీసుకువచ్చిందని తెలిపారు. అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలను ప్రచురించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృుఎషి చేయాలని కోరారు. వరల్డ్ క్లాసు యూనివర్సిటీ స్, యు ఎస్ ర్యాంకింగ్స్, ఎన్ ఐ ఆర్ ఎఫ్ మొదలైన వాటిని దృుఎష్టిలో పెట్టుకోవాలని సూచించారు. యూనివర్సిటీలో నియామకాలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, బయోఫార్మా, రోబోటిక్ మొదలైన రంగాల్లో ఎంతో భవిష్యత్తు ఉందని ఈ దిశగా విద్యా సంస్థలు ఆలోచించాలని కోరారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా మాట్లాడుతూ ... రానున్న విద్యా సంవత్సరంలో బీఎస్సీ మైక్రో బయాలజీ నాలుగు సంవత్సరాల హానర్స్ కోర్సును ప్రారంభించబోతున్నామని తెలిపారు. అలాగే నూతన తరగతి గదులను కూడా ఈ కోర్సు కు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశోధన లను చేయడా నికి కావలసిన వసతులను, పరికరాలను ఎప్పటి కప్పుడు సమకూరుస్తున్నామని వివరించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ చాంద్ పాషా మాట్లా డుతూ ... అకాడమీషన్స్, ఇండస్ట్రీస్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ను జాతీయ సదస్సు ద్వారా ఒక వేదికపైకి తీసుకువచ్చి మైక్రోబియల్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు సాగడానికి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థి, యువతను మైక్రో బయాలజీ పరిశోధనలో ముందుకు తీసుకుపోవడానికి ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఎంతో దోహదపడుతుందన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం ఒక నివేదికను మైక్రో బయాలజీ రంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ప్రొఫెసర్ బుర్రి రంగారెడ్డి, ఓయూ మైక్రో బయాలజీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎల్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ గీతా శర్మ, నిజాం కళాశాల మైక్రో బయాలజీ ఫ్యాకల్టీ డాక్టర్ అంజు రాజు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ధరావత్ సాంబశివ లతోపాటు దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ , సైంటిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ నేత మేకపోతుల నరేందర్ గౌడ్‌కు ఘన సత్కారం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ను గన్ ఫౌండ్రి లోని అమరవీరుల స్థూపం వద్ద హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చట్టసభల్లో బీసీల వాటా సాధన కొరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మహాపాదయాత్రను చేపట్టడం శుభ పరిణామం అన్నారు. సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలు అంతా ఈ మహా పాదయాత్రకు వెన్నుదన్నుగా నిలవాలని పిలువునిచ్చారు.

## నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ఈనెల 8,9,10 తేదీలలో

హైదరాబాద్, మేజర్ న్యూస్: నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఈనెల 8, 9, 10వ తేదీలలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. నెక్సస్ హైదరాబాద్ మాల్ ప్రత్యేక సందర్భాలలో తమ కస్టమర్లకు ప్రత్యేక అనుభవాన్ని అందించడానికి ఈవెంట్‌లు, ఆన్-గ్రౌండ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాల్‌కు వచ్చే మహిళలందరికీ పూలతో స్వాగతం పలుకుతారు. మహిళల కోసం ప్రత్యేకమైన, ఉత్తేజకరమైన డీల్‌లను అందిస్తుంది. మాల్‌లో మార్చి 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సిమ్సుమ్ ఆర్ట్స్ సహకారంతో మహిళా కళాకారులతో లైవ్ ఆర్ట్ షో ఉంటుంది.ఈ ఆర్ట్ షోలో ప్రేక్షకులు యాక్రిలిక్ పెయింటింగ్, డాట్ మాండలా, గౌచే పెయింటింగ్, సాఫ్ట్ పాస్టల్స్, ఆయిల్ పాస్టల్స్, కలర్ పెన్సిల్స్, కాన్వాస్ ఆర్ట్స్, బొగ్గుతో సహా వివిధ రకాల కళలలో తమను తాము నిమగ్నం చేసుకోవచ్చు. బ్రాండ్ విలువలకు కట్టుబడి, లైవ్ ఆర్ట్ షో, నవ్ యోగా సహకారంతో మార్చి 9వ తేదీన ఫ్లాష్ యోగా సెషన్ ఉంటుంది. యోగా, శాస్త్రీయ నృుఎత్యాల కలయికతో మహిళల దైనందిన జీవితంలో యోగా ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది.

**IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
I.A No. 314 of 2023
IN
O.S.NO. 348 of 2023
BETWEEN:-
Smt. Zubeda Tarannum, W/o Mohammed Ajazuddin, Aged about 47 Years, Occ: Housewife, R/o H. No 10-3-76/B, Humayun Nagar, Mehdipatnam, Hyderabad. ... Plaintiffs
And
1. Mrs. Noor Jahan, D/o Late Rasheed Mustafa Ahmed, W/o Mr. Syed Habeeb Ali, R/o H. No. 18-12-490/M/555, Hafez Baba Nagar, Hyderabad, T.S. ....Defendant No.1
2. Mrs Nafees Jahan, D/o Late Rasheed Mustafa Ahmed, W/o Mr. Mohammed Ishaq Ahter, R/o H. No. 2-3-17/14, MCH Colony, Amberpet, Hyderabad T.S. ...Defendant No.2
3. Mrs Khizer Jahan D/o Late Rasheed Mustafa Ahmed, W/o Mr Meer Asad Ali, R/o H. No. 9-4-61/A/98/C, Mairaj Colony, Tolichowki, Hyderabad, T.S. ...Defendant No.4
4. Mrs. Ather Jahan Begum Ishrath, D/o Late Rasheed Mustafa Ahmed, W/o Mr. Mohammed Ibrahim Khan, R/o H. No. 9-17-447, Hashmi Colony, Nizamabad, Jawahar Road, Nizamabad, T.S - 503001 ...Defendant No.5
The Plaintiff herein have filed suit for declaration, recovery of possession and perpetual injunction against the defendants. Please take notice that the above I.A No.314 of 2023, stands posted on 14-03-2024 at 10:30 A.M. on the file The Hon'ble IV Senior Civil Judge, City Civil Court, Hyderabad, for appearance of Respondents/ Defendants No. 1, 2, 4 and 5 hereinabove. Please make it convenient to attend Hon'ble Court on 14.03.2024 at 10:30 AM either in person or through an advocate, failing which the Hon'ble Court will be constrained to pass appropriate orders in your absence.
Date: 06.03.2024
Hyderabad
**(MIRZA NISAR AHMED BRIG NIZAMI)**
Counsel for Plaintiff
Hyderabad Office: Baitul Ummate Mahboob ( S.A.W.S)" Plot No, 219, Munawwar Road No, 78, Phase-III, Film Nagar, Jubilee Hills, Hyderabad- 500 033
Mobile: 9849451788, 984877768l

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
S.O.P.No. 124 of 2023
Between:
1.Sri.SAI SRINIVAS RAJU,
2.Smt.V.KRISHNAVENI,
3.Smt.R.PARVATHI,All are R/o. H.No.16-2-754/A/77, APAU Colony, Moosarambagh, Hyderabad, Telangana -500060. ...Petitioners
AND
1. UNION BANK OF INDIA, (formerly ANDHRA BANK), Rep.by its Chief Manager, 1-5-85/1, Gandhi Chowk, Gadwal, Gadwal, Mahabubnagar, Telangana - 509125
2. ALL CONCERNED
...Respondents
TO WHOMSOEVER IT MAY CONCERN/ALL CONCERNED
Please take notice that the above named petitioners has filed the suit for "Succession Certificate and for other reliefs, this notice is issued to all concerned,Hence, any one interested or having any objections, are hereby directed to appear before the Hon'ble I Senior Civil Judge court, on 11-03-2024 at 10:30 A.M at City Civil Court at Hyderabad, either in person or through an advocate, failing which the case shall be decided in your absence in accordance with law.
//By Order of the Court//
M/s.**B.ARAVIND REDDY**
Advocates & Solicitors
Mobile: 96188 36353, 9705687827

**IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGIRI : AT : L.B. NAGAR**
O.S. NO. 2205 OF 2022
Between:
MR. MD. ARIF ZULFIQUER
... Plaintiffs
AND
M/S. REKHA CONSTRUCTIONS AND ANOTHER ... Defendants
To,
1. M/S. REKHA CONSTRUCTIONS (Def No.1)
Rep by its Proprietor, Mr. Kulwanth Singh Makkan, H.No.2-10-4/A, Habsiguda, Hyderabad
2. MR. KULWANTH SINGH MAKKAN, (Def No.1)
S/o. Mr. Omkar Singh Makkan, Proprietor M/s. Rekha Constructions, H.No.2-10-4/A, Habsiguda, Hyderabad
Take notice that the Plaintiff filed above suit against you for specific performance of the agreement of sale cum construction agreement dated 17.09.1998 and other reliefs. The above case is posted to 19.03.2024 for your appearance. Therefore you are requested to appear on 19.03.2024 at 10.30 A.M. before the Honble I Addl. Junior Civil Judge : Medchal - Malkajgiri : L.B. Nagar in person or by an Advocate duly instructed. If you failed to appear the case will be heard and determined in accordance with law.
(BY ORDER OF THE COURT)
**P. GIRI KRISHNA VIKRAM RAGI,**
Counsel for Plaintiff HIG-I, Block-2, Flat -2, Bagh-Lingampally, Hyderabad -500044.
Mobile : 9885064686

**IN THE COURT OF THE HON'BLE ADDl. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR.**
O.S.No.142 OF 2024
Between
Bijapuri Padmavathi & another
... Plaintiffs
AND
1.Abdullapur Mandal Revenue Officer, Abdullapur, R.R.District
2. All concerned ...Defendants
To
All concerned ..Defendant No.2
Please take Notice that the above named Plaintiffs has filed O.S.No.142 OF 2024 on the file of Addl. Junior Civil Judge Cum VII Addl. Metropolitan Magistrate At Hayathnagar, against the defendants for declaring the Plaintiffs as legal heirs of the deceased Bejapuri Parthasarathy and the Hon'ble court Order Notice to defendant No.2, to appear before the above mention Hon'ble Court on 22-03-2024 in person or through Advocate at 10:30 A.M before the said above Hon'ble Court or else the matter will be decided in accordance with Law.
//BY ORDER OF HON'BLE COURT//
**G. SRI HARI KUMAR**
Advocates Office at : 16-2-705/1/2/3/A/1-3, Malakpet, Anandnagar,Hyderabad.
Cell No. 9885316384

# అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉచితంగా అమలు చేయాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ను ఉచితంగా అమలు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు డు కేసీఆర్, కార్యనిర్వా హక అధ్యక్షులు కేటీఆర్ ఇచ్చిన పిలువు మేరకు బుధవారం మల్కాజ్గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో అల్వా ల్ సర్కిల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు డిసి వాహనాన్ని నిలిపి వేశారు. తదనంత రం ఆయనకు,ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే, ఎల్ఆర్ ఎస్ క్రమబద్ధీకరణను ఉచి తంగా అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎల్ ఆర్ స్ క్రమబద్ధీకరణకు రుసుం వసూలు చేయ డాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ పేరిట ప్రజలపై భారం మోపుతుందని విమర్శిం చారు. ఇచ్చిన హామీ మేర కు ఎల్ఆర్ఎస్ క్రమ బద్ధీ కరణను ఉచితంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్, శాంతి శ్రీని వాస్ రెడ్డి, సీనియర్ నా యకులు ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, బద్దం పరు శరామరెడ్డి, మురుగేష్, రాముయాదవ్, జీకే హను మంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, వి.ఎన్.రాజు, శోభన్ బాబు, సరిత, సులోచన, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# 12 రోజుల్లో పెళ్లి.. అంతలోనే యువతి ఉరివేసుకొని ఆత్మహత్య



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : 12 రోజుల్లో పెళ్లి పెట్టుకొని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ మేరకు గచ్చిబౌలి ఎస్ ఐ భాను ప్రసాద్ వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన విద్యా శ్రీ గచ్చిబౌలిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తోంది. గచ్చిబౌలి కొత్తగూడలోని హాస్టల్లో ఉంటోంది. ఈ నెల మార్చి 17న యువతికి వివాహం నిశ్చయం అయ్యింది. కాబోయే భర్తతో గురువారం ప్రీ వెడ్డింగ్ షూట్కు విద్యాశ్రీ వెళ్లాల్సి ఉంది. అయితే అంతలోనే సోమవారం హాస్టల్ గదిలోని బాత్ రూంలో షవర్ రాడ్కు ఉరి వేసుకొని యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా.. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలిసిన గచ్చిబౌలి పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే మరో 12 రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉండగా తమ కూతురు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

## టిఎస్ఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృఎద్ధి చేసి పారిశ్రామిక ఉత్పత్తులు ఎగుమతులు చేసేదిశగా రాష్ట ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టిఎస్ఐఐసి వైస్ చైర్మాన్, ఎండి ఈ.విష్ణువర్ధన్ రెడ్డి (ఐఎఫ్ఎస్) అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో ఐలా అధ్వర్యంలో అత్యాదునిక హంగులతో ప్రతిష్టత్మకంగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫ్రొఫెసర్ జయశంకర్ పబ్లిక్ పార్కును టిఎస్ఐఐసి సిఈఒ మధుసుదన్, చీఫ్ ఇంజనీర్ శ్యాంసుదర్, చర్లపల్లి ఐలా అధ్యక్షుడు జెక్క రోషిరెడ్డిలతో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్లపల్లి ఐలా రాష్ట్రంలోని ఇరత పారిశ్రామికవాడలకు అదర్షంగా నిలుస్తుందని అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడను అన్ని రంగాల్లో అభివృఎద్ధితో పాటు జీహెచ్ఎంసి పార్కులకు దీటుగా అన్ని హంగులతో పార్కును అహల్లదంగా తయారు చేసిన ఐలా చైర్మాన్, కమిటిని ఆయన అభినందించారు. చర్లపల్లి పార్కును స్పూర్తిగా తీసుకుని సందర్శించి రాష్ట్రంలోని పారిశ్రామికవాడలలో నిర్మించేందుకు టిఎస్ఐఐసి అధికారులు ఇతర ఐలా కమిటీలకు తెలియజేస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి స్పూర్తిని ఇచ్చిన గొప్పవ్యక్తి జయశంకర్ పేరును పార్కుకు పెట్టండం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అన్ని రంగాల్లో ఉత్తమ అభివృఎద్ధి కలిగిన చర్లపల్లి ఐలాను ఎఫ్ టి సి సి నేషనల్ అవార్డులకు నామినెట్ చేయాడంతో పాటు జాతీయ స్థాయిలో అవార్డ్ సాదిస్తామని అశభవం వ్యక్తం చేశారు. ఇప్పటికే పారిశ్రామికవాడలో డస్టుబిన్ ఫ్రి ప్రతి యూనిట్ కు వెల్లి చెత్త సేకరించడంతో పాటు రోడ్డుకు ఇరువైవుల అందమైన పూల మొక్కల పెంపకం, ఈఎస్ఐ ఆసుపత్రి, సిసి కెమెరాల ఏర్పాటు, కాలుష్యరహిత పారిశ్రామికవాడగా గుర్తింవు పొందారని ఇతర పారి శ్రామికవాడలకు రోల్ మడెల్ చర్లపల్లి నిలుస్తందని అన్నారు.. ఈసందర్భంగా చరపలి ఐలా అధ్యక్షుడు రోషిరెడ్డి, టిఫ్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి పలువురు పారిశ్రామికవవేత్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా పూర్వతరం పారిశ్రామికవేత్తలు, మాజీ అధ్యక్షులను ఐలా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జోనల్ మేనేజర్ బిమాధవి, టిఎస్ఐసి అధికారులు వినోద్ కుమార్ జ్యోతి, చర్లపలిల ఐలా కమిషనర్ తుల్చానాయక్, సీఐఎ అధ్యక్షుడు గోవింద్ రెడ్డి మాజీ చైర్మాన్ మనోహర్ రాజు, ఐలా కార్యదర్శి అంబటి వేంకటేశ్వర్రెడ్డి, కమిటి ప్రతినిదులు, పిఎన్ఎన్ ప్రసాద్, వెంకట్రాంరెడ్డి, హనుమాన్ ప్రసాద్ కమిటీ సభ్యులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## టీ.ఎం.హెచ్.డీ అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీల ఏ, బీ, సీ, డీ వర్గీకరణ పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చర్య తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు(టీ.ఎం.హెచ్.డీ) జన్ను కనకరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు విలేకరుల సమావేశంలో కనకరాజ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం డా.బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళితులకు రూ.12 లక్షలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని, మాదిగ మాదిగ ఉపకులాలకు నాలుగు మంత్రి పదవులు కేటాయించాలన్నారు. టీఎస్ సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంకుబండ్లపై ఏర్పాటు చేసి, జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని పేర్కొన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు వేముల బలరాం, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కందుల సాయినాథ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కాదా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ కొట్టే పద్మయ్య, సిలివేరు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీ పార్లర్ ప్రారంభం



కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్ : కె.పి.హెచ్.బి. కాలనీ మూడవ రోడ్డులో హెర్ బ్యూటీ పార్లర్ ను కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలబాబురావు పాతూరు గోపి రాజేష్ రాయ్, శ్రీనివాసరాజు, పిడికిటి గోపాల్ చౌదరి దినేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు రూపా దేవి అతిధులకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు

# హైకోర్టులో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి

## మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజు డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ హైకోర్టులో ఏ జి పి ,జిపి, అడిషనల్ పి పి, పి పి లుగా ఉన్న మాదిగలను, ప్రస్తుత ప్రభుత్వం తొలగించడం అన్యాయమని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లోని దేశోద్ధారక భవనంలో నాయకులు ములుగు కోటేశ్వరరావు మాదిగ ,విష్ణు మాదిగ, ప్రవీణ్ కుమార్ మాదిగల తో కలిసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో హైకోర్టులో నియమించబడిన మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తొలగించబడుతున్నారని తెలిపారు. వీరికి గత తొమ్మిది నెలలుగా జీతాలు లేవని వెల్లడించారు. హైకోర్టులో ఏజీపీ, జీపీ, అడిషనల్ పి పి ,పిపిలుగా పనిచేస్తున్న మాదిగలను తొలగించి వారి స్థానంలో ఇతరులను నియమిస్తే సహించమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే మాదిగలను తొలగించిన స్థానాలలో వారిని భర్తీ చేసి, అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని కరపత్రాల రూపంలో రాష్ట్రమంతా ప్రచారం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ సభలను అడ్డుకుంటామని, మా న్యాయబద్ధ డిమాండ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు లేకుంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని తిమ్మన నవీన్ రాజు స్పష్టం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## - మహిళలు సామాజిక, ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారతను సాధించాలి -జమున ఈటల రాజేందర్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : మహిళలు సామాజిక ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారతరం సాధించాలని జమున ఈటెల రాజేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పిండి వుల్లారెడ్డి గార్డెన్స్ లో బుధవారం తెలంగాణ రెడ్డి మహిళ అసోసియేషన్ ఫౌండర్ మరియు అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరువుకున్నారు. కార్యక్రమానికి జమున ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా

### - మానవజాతికి మహిళా ఒక వరం-నూకల పద్మా రెడ్డి

ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటి కుందేలు కాదని నేడు సమాజంలో వురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందు వరుసలో నిలుస్తున్నారు అనడంలో నేడు జరుగుతున్న పరిణామాలే నిదర్శనం అని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. అసోసియేషన్ ఫౌండర్ నూకల పద్మా రెడ్డి మాట్లాడుతూ నేడు ఒక్క పిలువుతో దాదావు 1000 మంది మహిళలు పాల్గొన్నారని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనం అని అన్నారు. మానవ జాతికి మహిళ ఒక వరం అని, అలాగే మహిళా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళలు సామాజిక సేవలో ముందు ఉండాలని సూచించారు. మహిళలు వంట చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగించుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించిన దాండియా, ఆటల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. మహిళలకు అత్యంత ఇష్టమైన ఆభరణాలు, వస్త్రాల షెల్టర్లు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కవితా రెడ్డి ,సరితా రెడ్డి, శిరీష రెడ్డి విమలారెడ్డి ,రాజేశ్వరి రెడ్డి, ఉమా రెడ్డి, స్వప్న ప్రియా రెడ్డి ,వుష్పారెడ్డి పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఈటలను ఆహ్వానించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ ని భాజపా అధిష్టానం నియమించిన సందర్భంగా మరియుశ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రిక బ్రహ్మో త్సవాలకు హాజరుకావాలని ఈటల రాజేందర్ కి ఆహ్వానపత్రం అందజేసి న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధు సూదన్ రెడ్డి ,వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ కూకట్పల్లి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన బిఆర్ఎస్ శ్రేణులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూకట్ పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు ఇప్పుడు నోరు ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ప్రజల్ని మోసం చేస్తూ ఎల్ఆర్ఎస్ కి డబ్బులు వసూలు చేస్తుందని విమర్శించారు. దీనికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉండే గొప్ప నాయకుడని తెలిపారు. నాడు ఇచ్చిన హామీ మెరకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు . ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరవున ప్రభుత్వంపై పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు పగుడాల శిరీష బాబురావు, సభీయా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ రావు, మందాడి శ్రీనివాస్ రావు, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు ,నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మేడ్చల్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,రాములు, సుధాకర్ రెడ్డి, మక్కాల నర్సింగరావు, ఇజాజ్ సాయిబాబా చౌదరి ,పవన్, మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్ ,వీరారెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ ,సంతోష్, బిక్షపతి ,అంబటి శ్రీనివాస్, మహిళా నాయకులు భవాని, భారతి, ఉమావతీగౌడ్, కృష్ణకుమారి, సావిత్రి , కన్న లత ,రమా ,హరిత.. ప్రధాన కార్యదర్శులు రాజేష్, వెంకటేష్ హరినాథ్, సిహెచ్ ప్రభాకర్ గౌడ్ సుదర్శన్ రెడ్డి, యూత్ నాయకులు పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, అభిలాష్, బొట్టు విష్ణు ,మోజేష్ ,నాని కార్యకర్తలు మహిళా నాయకురాల్లు.. అనుబంధ సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదం వలన ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మేకల, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, మాధవరం రాంచందర్ రావు, నర్సింగరావు, సునీల్ యాదవ్, గోవింద్, నాగార్జున, జ్యోతి, రాజేందర్, అనిల్, భాను, మేఘనాత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏ పనిలో అయినా ప్రతి స్త్రీ సూపర్ ఉమెనే !

## నాడీ సంబంధ సమస్యల నుంచి సూపర్ ఉమెన్ను రక్షించంచడి : డా. నివేదిత



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆధునిక యుగంలో పనితో పాటు జీవిత నమతుల్యతను కాపాడుకోవడం రోజువారి సవాళ్లనుఎదుర్కొంటూ ముందుకు సాగడం కొన్ని సార్లు సూపర్ ఉమెన్కు కూడా శారీరకంగా, మాననికంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒత్తిడితో కూడిన నిశ్చల జీవనశైలి కారణంగా మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యానులతో బాధపడుతున్న మహిళల నంఖ్య పెరుగుతోంది. దీర్ఘకాలిక ఒత్తిడి వారి 'మాననిక ప్రశాంతత, హార్మోన్ల నమతుల్యత మరియు మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో మైగ్రేన్, ఫిట్స్, ఆటో ఇమ్యూన్ న్యూరోలాజికల్ డిజార్డర్స్, ఫైబ్రోమైయాల్జియా, డిమెన్షియా, పార్కిన్సన్స్ స్ట్రోక్ వంటి కొన్ని నాడీ సంబంధ వ్యాధులతో నహా వివిధ ఆనారోగ్య నమన్యలకు చారి తీస్తుందని కిమ్స్ నన్షైన్, బేగంపేట ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నివేదిత సాయిచంద్ర తెలిపారు. మైగ్రేన్ దాదావు 30 శాతం మంది స్త్రీలను ప్రభావితం చేస్తే, సాధారణ రకాలైన తలనొప్పులు కూడా ప్రబవితం చేస్తాయ్. రుతుచక్రాలకు నంబం ధించిన హార్మోన్ల మార్పులతో సహా తలనొప్పి తీవ్రతను ప్రభావితం చేస్తున్నట్లు గుర్తించారు. ఫిట్స్కు నంబంధించి లింగ బేధం లేనప్పటికి ఈస్ట్రోజెన్ హార్మోన్ మూర్ఛ వరిమితిని తగ్గిస్తోంది. దీంతో బుతుస్రావం నమయంలో పెరిగిన ఫ్రీక్వెన్సీ యుక్తవయస్సు,గర్భం రుతుక్రమం నమయంలో హెచ్చుతగ్గులు సంభవిస్తాయి. ఏది ఏమైనప్పటికి మూర్ఛ ఉన్న స్త్రీల వట్ల వివక్ష చూపకూడదు. ఫైబ్రో మైయాల్జియా ప్రపంచ జనాభాలో దాదావు 3 శాతం నుంచి 4శాతం మందిలో దీర్ఘకాలిక కండరాల – అస్థిపంజర నొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇది వురుషుల కంటే మహిళల్లో 6 రెట్లు ఎక్కువ. చాలా సార్లు మహిళలు అనుభవించే మాననిక ఒత్తిడే కారణమని చెప్పవచ్చు. స్టోక్ – బ్రెయిన్ స్ట్రోక్ తో సంభవిస్తున్న మరణాలు లేదా అంగవైకల్యానికి సంబంధించి టాప్ 5 ప్రధాన కారణాల్లో ఒకటి. హార్మోన్లు స్త్రీలను మధ్య వయస్సు వరకు ట్ర్ నుంచి రక్షిస్తాయి కాని రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలు వురుషుతో నమానంగా ప్రమాదరంలో ఉన్నారు. మనదేశంలో 5 ఏళ్లకు పైబడిన స్త్రీలు వయస్సుతో వచ్చే డీజనరేటివ్ డిసిజెస్ డిమెన్షియా, పార్కిన్సన్స్ నమస్యలు ఎక్కువ. మరికొన్ని అరుదైన వ్యాధులు వురుషులతో పోలిస్తే 3:1 నిష్పత్తిలో మహిళల్లో ఎక్కువ కనిపిస్తాయి. మొదటి దశలో గుర్తించి చికిత్స ప్రారంభిస్తే మహిళల్లో మెరుగైన పరిస్థితులు ఉంటాయని డాక్టర్ నివేదిత తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని మన దిన చర్యలో చేర్చినవ్పుడే ఈ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు.'నమతుల ఆహారం తీసుకోవడం, జంగ్ఫుడ్కు దూరంగా ఉండటం, శారీరకంగా ధృఎడంగా,చురుగ్గా ఉండటం, ధూమ పానం, మధ్యపానం మానుకోవడం,యోగా, ధ్యానం, స్నేహితుల ద్వారా..వత్తిడిని అదిగమించవచ్చు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వారు చేసే గొప్ప వనులకు సంబరాలు చేద్దాం, కానీ వారికి అండగా ఉండి వారి ఆరోగ్య అవనరాలకు తోడ్పాటు అందిద్దామని డాక్టర్ నివేదిత సాయిచంద్ర తెలిపారు.

# సంగీత విద్వాన్ డా.శేషులతకు సత్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ःసంగీత విద్వాన్,సంగీత అలంకార్ డా.శేషులతను ఘనంగా సత్కరించారుడా.పాలకుర్తి మధుసూదన్రావు,డా.వద్దేపల్లి కృష్ణలు అతిథులుగా హాజరై శేషులత సంగీత ప్రతిభను కీర్తించారు..రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో డా.శేషులతచే త్యాగరాజ పంచరత్న కీర్తనలు గానం త్యాగరాయగానసభలో నిర్వహించారు.ఎం.శశిభూషణ్ వయోలిన్,డీ.తారకరామ్ మృదంగం-సహకారం అందించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ రమణకుమారి,ప్రధాన కార్యదర్శి ఎంవీ సుబ్బలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 21యేళ్ళు సంగీత ఉపాధ్యాయురాలిగా పనిచేసారు.విదేశాల్లో వెయ్యికి పైగా కచేరీలు నిర్వహించారు.సంగీత విద్వాన్ శేషులత ను సత్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని సంస్థ నిర్వాహకులు ఎంవీ రమణకుమారి,ఎంవీ సుబ్బలక్ష్మిలు హర్షం వ్యక్తం చేసారు.

# సాహెబ్‌నగర్‌లో శ్రీ వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ ప్రారంభం

- హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న
- తక్కువ ఫీజులు, నాణ్యమైన విద్య శ్రీ వైష్ణవి ప్రత్యేకత
- శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుశీల్‌వర్మ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్‌ను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాహెబ్‌నగర్‌లో చక్కని పాఠశాలను ప్రారంభించడం సంతోషకంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైనవిద్యను అందించాలని, విద్యార్ధులకు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో పాటు క్రీడలలో రాణించే విధంగా శిక్షణ అందించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా చదువుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ విద్యార్థులకు సూచించారు. అనుభవజ్ఞులైన ఆధ్యాపకులతో, మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా శ్రీ వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్స్‌లో విద్యా బోధన సాగుతుందని శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బి. సుశీల్ వర్మ తెలిపారు. శ్రీ వైష్ణవి పాఠశాలలో సామాన్య, మధ్య తరగతి తల్లిదండ్రులకు అందుబాటులో ఉండే విధంగా ఫీజులు ఉంటాయని, విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన చేసి సుశిక్షితులైన పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా తమ పాఠశాలలు పని చేస్తాయన్నారు. సాహెబ్‌నగర్ శ్రీ వైష్ణవి పాఠశాల 12వ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలు, స్థానిక పెద్దలకు ఈ సందర్భంగా సుశీల్‌వర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. సుజనా, స్థానిక పెద్దలు జంగారెడ్డి, ఉమేష్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవిశంకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్ ప్రజల సంక్షేమ నా బాధ్యత-కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం వల్ల కాలనీలో డ్రైనేజీ సమస్య ఉత్పన్నం కాదని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు .డివిజన్ పరిధిలోని రోషన్ దౌలాలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను జిహెచ్‌ఎంసి సిబ్బందితో తొలగిస్తున్నట్లు తెలిపారు. పనులను కార్పొరేటర్ బుధవారం కాలనీని పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో మౌలిక సదుపాయాల కావురంతో పాటు ప్రజా సంక్షేమం కూడా నాకు ముఖ్యమని అన్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించడం వల్ల డ్రైనేజీ నీరు సునాయసంగా బయటకు వెళ్తుందని ,నిలువ ఉండటం వలన దుర్వాసనతో పాటు అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.దానికి తోడు డ్రైనేజీ ఎక్కడికక్కడ జామవుతుందని తెలిపారు. అట్టి సమస్యను పరిష్కరించడానికి జిహెచ్‌ఎంసి అధికారులతో మాట్లాడి పూడిక తీత పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పెంటయ్య ,భీమ్రాజ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ ఫిల్మ్ మేకర్ శశాంక్ ఖైతాన్ మల్టీ ఫిల్మ్ డీల్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ గ్లోబల్ మద్దతుతో సాహసోపేతమైన విజన్ ను ఆవిష్కరించింది.వర్ హౌస్ హకుహోడో, భారతదేశ వినోదంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది ల్యాండ్ స్కేప్.. ఇప్పుడు, మెంటార్ శిష్యుడితో ఒక స్మారక సహకారంతోవినోదం,వారు భారతీయ కథాకథనాలను సృజనాత్మకత మరియు ప్రపంచ ప్రభావంతో పునర్నిర్మిస్తున్నారు. చిత్రనిర్మాత- నిర్మాత శశాంక్ ఖైతాన్ నేతృత్వంలోని ఈ అద్భుతమైన భాగస్వామ్యం ఆధునిక భారతీయ సినిమాను కొత్త శిఖరాలకు తీసుకువెళుతుందని వాగ్దానం చేస్తుంది, నిష్ణాతులైన దర్శకుల నేతృత్వంలో వివిధ మాధ్యమాల్లో పెద్ద ఎత్తున మల్టీ-కంటెంట్ ఒప్పందాలకు ఒక ఉదాహరణను ఏర్పరుస్తుంది.ఖైతాన్, హంప్టీ శర్మ వంటి చిత్రాలతో విజయవంతమైన దర్శకుడిగానే కాకుండా..దుల్హనియా, బద్రీనాథ్ కీ దుల్హనియా, ధడక్ చిత్రాలు కూడా సత్తా చాటాయి.నిర్మాత. నిర్మాతగా ధర్మ ప్రొడక్షన్స్ తో కలిసి నిర్మించిన గుడ్ న్యూజ్, గోవింద నామ్ మేరా వంటి చిత్రాలతో పాటు ఆయన నటించిన తాజా చిత్రం యోధ. కొన్నేళ్లుగా ఆయన ఇష్టమైన పాత్రలను రూపొందించడమే కాకుండా విజయవంతమైన ఫ్రాంచైజీలకు నాంది పలికారు. మెంటార్ శిష్యుడి ఎంటర్టైన్మెంట్తో, అతను పరిశ్రమ పట్ల తన నిబద్ధతను స్థిరపరుస్తున్నాడు.ఖైతాన్ మాట్లాడుతూ మెంటర్ శిష్యుడి ఎంటర్టైన్మెంట్ కథపై మక్కువ మరియు చిత్రనిర్మాణం యొక్క అన్ని కోణాలలో ప్రతిభను పెంపొందించడానికి అంకితభావం నుండి పుట్టింది. ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్తో ఈ భాగస్వామ్యం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే మేము మా సృజనాత్మక దృష్టిని వారి ప్రపంచ నైపుణ్యంతో మిళితం చేసి భారతీయ సినిమాను పునర్నిర్వచించాము.శశాంక్ సినిమాలకు దర్శకత్వం వహించడమే కాకుండా కొత్త టాలెంట్ ను పరిచయం చేస్తున్నాడు.

# ఫెన్సింగ్, కరాటే పోటీలో హెచ్‌ఎంవి విద్యార్థులకు స్వర్ణం

## అభినందించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): విద్యార్థులు పుట్టుకతోనే క్రీడాకారులుగా జన్మించరు. చిన్నప్పటినుండి వారిలో క్రీడల పట్ల ఆసక్తి అకుంఠిత దీక్ష నిర్విరామ కృషి వల్లనే క్రీడాకారులుగా మలచబడతారు. క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికీ, ఆరోగ్యానికీ ఎంతో అవసరమైనవి. అందులో భాగంగానే ఎన్నో రకాల క్రీడలకు సంబంధించి ఎందరో విద్యార్థినీవిద్యార్థులను హెచ్.ఎమ్.వి. (హిందీ మహావిద్యాలయ) కళాశాల ప్రోత్సహిస్తూ వస్తుంది. ప్రత్యేక విశిష్టతను కలిగి ఉన్న హెచ్.ఎమ్.వి కాలేజీకి సంబంధించిన విద్యార్థి వి. లోకేష్ (బిబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి) అస్సాంలో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీ వారు నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలో



పాల్గొని స్వర్ణపతకం సాధించారు. జ్ఞాన సాయి బాలాజీ (బిబిఏ తృతీయ సంవత్సరం విద్యార్థి) అనే మరొక విద్యార్థి తెలంగాణ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు హైదరాబాదులో నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్ 2024 నందు స్వర్ణపతకాన్ని గెలుపొందాడు. హెచ్.ఎమ్.వి. అధ్యక్షులు లక్ష్మీనివాస శర్మ, ప్రిన్సిపాల్ డా. కె. బాల, వైస్-ప్రిన్సిపాల్ డా. బి. శ్రీదేవి, క్రీడావిభాగాధిపతి ఆకాష్ థాపా, కళాశాల సిబ్బంది స్వర్ణపతక విజేతలను అభినందించారు.

# స్టార్ మహిళా అవార్డులు ప్రదానోత్సవం 8న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అవని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న త్యాగరాయగానసభలో సాయంత్రం 4గం.లకు స్టార్ మహిళా అవార్డులను 10మంది ప్రతిభావంతులకు ప్రదానం చేయనున్నారు.ఈమేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.విజయ ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగాహాజ రుకానున్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. యాదాద్రి జిల్లా భువనగిరిలో మానేపల్లి చారిటేబుల్ ట్రస్ట్ అధినేత మానేపల్లి రామారావు 22 ఎకరాలలో నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రాణ ప్రతిష్ట,ఆలయ ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# సోనాలికా 16.1% దేశీయ వృద్ధితో ఫిబ్రవరిలో 9,722 మొత్తం ట్రాక్టర్ అమ్మకాలను సాధించింది



మాదాపూర్,మేజర్ న్యూస్ : భారతదేశపు నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ భారత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను వ్యవసాయ యాంత్రీకరణ వైపు నడిపించడంలో మరియు 20-120 హెచ్పిలో విస్తృతమైన హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణితో రైతుల జీవితాలను సంతోషంగా మార్చడంలో గర్వంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి దశకు చేరుకున్న సోనాలికా ట్రాక్టర్స్ ఫిబ్రవరి మొత్తం మార్కెట్ వాటా 16.1% మరియు పరిశ్రమలో అత్యధిక మార్కెట్ వాటాను సాధించినందుకు సంతోషంగా ఉంది. ఇది ఫిబ్రవరి'24 లో 9,722 మొత్తం ట్రాక్టర్ అమ్మకాల యొక్క బలమైన పనితీరును కలిగి ఉంది, ఇది కంపెనీ యొక్క 2023 ఆర్థిక సంవత్సరం మొత్తం ట్రాక్టర్ అమ్మకాల 9154 పనితీరు కంటే 6.2% ఎక్కువ. పరిశ్రమ మొత్తం అమ్మకాలతో పోరాడుతున్నప్పటికీ, సోనాలికా పరిశ్రమ పనితీరులో ముందంజలో కొనసాగుతోంది ట్రాక్టర్ పరిశ్రమలో వృద్ధి చెందుతున్న ఏకైక ప్రముఖ బ్రాండ్గా మారింది.

# అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు పట్టించుకోని అధికారులు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఫ్లై ఓవర్ మజ్జీద్ పక్కన పరిమితులు మించి నిర్మాణం నిర్మిస్తున్నారని సుమారు 3 నెలల కింద స్థానికుల ఫిర్యాదుల మేరకు వార్త ప్రచురించడం జరిగింది. వార్త వచ్చిన నెల తరువాత అధికారులు తూతూ మంత్రంగా లోపల గోడలను కూల్చివేసి, మాపని అయిపోయిందని టౌన్ ప్లానింగ్ అధికారులు ఫోటోలు పెట్టి వెళ్లిపోయారు. మళ్లీ నిర్మాణదారుడు నిర్మాణాన్ని కొనసాగించి పూర్తి చేసాడు. అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎవ్వరు పట్టించుకోవడం లేదు అని స్థానికులు డిప్యూటీ కమీషనర్ కు అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చెయ్యనున్నారు.

# కౌటిల్యాలోని మౌలిక సదుపాయాలు అద్భుతం



## ప్రశంసించిన జర్మనీ రాయబారి డాక్టర్ ఫిలిప్ అకెర్ మాన్

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ(కేఎస్పీపీ)లోని మౌలిక సదుపాయాలు ,ఇతర్రతా వనరులు, పర్యావరణం అంతా అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా ఉన్నాయని, ఇక్కడ విద్యనభ్యసించే వారంతా తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జర్మనీ రాయబారి డాక్టర్ ఫిలిప్ అకెర్ మాన్ సూచించారు.కేఎస్ పీపీ విద్యార్థులతో బుధవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. గతంలో (2010కి పూర్వం) తాను ఇండియాలోని జర్మనీ తరఫున పనిచేశానని,అప్పటికీ ఇప్పటికీ జరిగిన అభివృాఎద్ధి వర్ణనాతీత మని ఆయన చెప్పారు.జర్మనీకి వాణిజ్య, వ్యాపార భాగస్వామి గా భారతదేశం ప్రాముఖ్యత పెరుగుతోందని డాక్టర్ అకెర్ మాన్ అన్నారు. రెండు దేశాల మధ్య ఖచ్చితమైన ఆలోచనలు, పొత్తుల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భారతీయ విద్యార్థుల పనితీరు,నీతి, అంకిత భావాలను ప్రశంసించారు. జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ,చాలామంది ఇంజనీర్లు అక్కడే స్థిరపడుతున్నట్టు చెప్పారు.



జర్మనీ సరళ వలస విధానం, భారతదేశం-ఐరోపా సమాఖ్యల సరళ వాణిజ్య ఒప్పందాలు, ఇంధన విధానం,ప్రపంచ భద్రత, అంతర్జాతీయ వాణిజ్యం తో సహా అనేక అంశాలపై డాక్టర్ అకెర్ మాన్ ప్రసంగించారు.ఆయా సమస్యలపై జర్మనీ విధానం పై లోతైన అవగాహనను కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృాఎత్తి చేశారు.జర్మనీ రాయబార కార్యాలయం, కేఎస్ పీపీ మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ప్రస్తావిస్తూ, విద్యార్థి హరీశ్వర్ చేసిన నందన సమర్పణతో ఈ ముఖాముఖి కార్యక్రమం ముగిసింది. కేఎస్ పీపీ తన విద్యార్థుల విద్య,అనుభవాలను మెరుగు పరచడానికి ప్రపంచ నాయకులతో అర్థవంతమైన చర్చ,జ్ఞాన మార్పిడిని కొనసాగించడం పట్లఆసక్తిని ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా వ్యక్తపరుస్తోంది.

# 2024-25 కోసం విమెన్ ఇన్ స్టెమ్‌స్కాలర్‌షిప్‌లను ప్రారంభించిన బ్రిటిష్ కౌన్సిల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: యుకె యొక్క విద్యా అవకాశాలు మరియు సాంస్కృాఎతిక సంబంధాల కోసం అంతర్జాతీయ సంస్థ, బ్రిటీష్ కౌన్సిల్, యుకె విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో స్టెమ్ ప్రోగ్రాం లలోని మహిళల కోసం బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ యుకె లో తమ మాస్టర్స్‌ను అభ్యసించాలనుకునే మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్ల కోసం రూపొందించబడింది. భారతదేశం మరియు ఇతర దక్షిణాసియా దేశాల నుండి మహిళా స్టెమ్ స్కాలర్‌ల కోసం 25 స్కాలర్‌షిప్‌లు రిజర్వ్ చేయబడ్డాయి. ఇవి ఐదు యుకె ఉన్నత విద్యా సంస్థలు – క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం లండన్, ఆంగ్లియా రస్కిన్ విశ్వవిద్యాలయం, గ్రీన్విచ్ విశ్వవిద్యాలయం, సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం మరియు కోవెంట్రీ విశ్వవిద్యాలయం లో అందుబాటులో ఉంటాయి. ట్యూషన్ ఫీజు, స్టైపెండ్, ప్రయాణ ఖర్చులు, వీసా, హెల్త్ కవరేజ్ ఫీజులు మరియు ఆంగ్ల భాషా మద్దతును ఈ స్కాలర్‌షిప్ కవర్ చేస్తుంది. ఈ స్కాలర్స్ డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఫార్మాస్యూటికల్ సైన్స్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్, సివిల్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్, ఇంటెలిజెంట్ హెల్త్‌కేర్, యాక్చురియల్ సైన్స్ వంటి కోర్సులను అభ్యసించవచ్చు.



బ్రిటిష్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ ఇండియా డైరెక్టర్ రిత్తికా చందా పర్రుక్ ఎంబిఇ మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను సైన్స్, పరిశోధనల ద్వారా మాత్రమే పరిష్కరించవచ్చు. జనాభాలో సగం మంది మాత్రమే పరిష్కారాల వైపు పనిచేస్తున్నారు. లింగ సమానత్వం అనేది మంచి ఆలోచన మాత్రమే కాదు, మానవజాతి పురోగతికి ఇది చాలా అవసరం. ఉమెన్ ఇన్ స్టెమ్ స్కాలర్‌షిప్‌ల వంటి ప్రోగ్రామ్‌ల ద్వారా, మహిళలు విద్యను అభ్యసించడానికి మరియు స్టెమ్ రంగాలలో వారి పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు.

# ఈబాజా కేటగిరీ కోసం సిద్ధం అయిన బాజా సే ఇండియా 2024



హైదరాబాద్,మేజర్ న్యూస్/ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ ఇండియా చే ప్రతిష్ఠామకమైన ఎలక్ట్రిక్ – పోటీలు దక్షిణ భారత దేశం లో మొదటి సారిగా నిర్వహించడం జరుగుతున్నది. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, నర్సాపూర్ లోని బి వి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాజా సే ఇండియా 2024 యొక్క ఫిజికల్ రౌండ్‌ను ఈబాజా కేటగిరీ కోసం వేదిక అయ్యింది. దేశ వ్యాప్తంగా ఉన్న ఐ ఐ టి, ఎన్.ఐ.టి, విశ్వ విద్యాలయాలు వాటి అనుబంధ కళాశాలల నుండి 70కి పైగా టీమ్‌లు, 2000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు క్యాంపస్‌కు పాల్గొనెందుకు వస్తున్నారు. ఈ ఈవెంట్ కోసం ఇంజినీరింగ్, ఇన్నోవేషన్ మరియు టీమ్ బిల్డింగ్‌లో విశేషమైన అనుభవం ఉన్న ఈ పోటీ అందరికి వైభవం గాను, వేడుక గాను, ఏంతో మంది విద్యార్థులకు ఉపయోగకరం గాను ఉంటుంది.ఈబాజా సే ఇన్ఢియా 2024 పోటీలో పాల్గొనే విద్యార్థులు రూల్‌బుక్ యొక్క సరిహద్దులలో ఒకే సీటర్ ఆల్‌- టెరైన్ ఎలక్ట్రిక్ బగ్గీని రూపొందించడం మరియు ప్రిలిమినరీ ఈవెంట్, వర్చువల్ ఈవెంట్, టెక్నికల్ స్క్రూటినీ, స్టూడెంట్ వర్క్‌షాప్‌లు, స్టాటిక్ ఈవెంట్స్ రిపోర్ట్ సమర్పణతో కూడిన ట్రిపుల్ ఎవాల్యుయేషన్‌లో పాల్గొనవలసి ఉంటుంది. ఈబాజా సే ఇన్ఢియా 2024 ఫేజ్-3. లో పాల్గొనేందుకు ఇది తొలి మెట్టు. దీని తరువాత బాజా సే ఇన్ఢియా 2024 నిర్వహించే ముఖ్యమైన హెచ్‌ఆర్ మీట్ విద్యార్థులు లో ఉన్న అగ్రశ్రేణి ప్రతిభను వెలికి తీయడానికి మరియు రికట్ చేయడానికి పాల్గొనే సంస్థలకు వేదికగా ఉపయోగపడుతుంది. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి నర్సాపూర్ క్యాంపస్‌లోని బి వి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బివిఆర్‌ఐటి)లో హోస్ట్ చెయ్యబడే ఈవెంట్ కు, టీమ్‌లు మార్చి 6 ఉదయం నుండి చేరుకోవడం ప్రారంభిస్తాయి మరియు రిజిస్ట్రేషన్‌తో ప్రారంభమవుతాయి, ఆపై సాంకేతిక తనిఖీ, భద్రతను నిర్ధారించడానికి ముఖ్యమైన దశ. పోటీలో ప్రవేశించే అన్ని బగ్గీలు. 2023 డిసెంబర్ నెలలో వర్చువల్ లో ఎంపికైన ఫైనలిస్ట్‌లు స్టాటిక్ ఫైనల్స్ ఈవెంట్‌లలో పాల్గొంటారు మరియు వారి జట్లకు గరిష్ట సంఖ్యలో పాయింట్‌లను స్కోర్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తారు.



సత్కారం:
లలితసంగీతగాయనీ
భీమన్నసాహితీనిధి
హైమవతీభీమన్నను
అక్షరయాన్‌సంస్థ
రవీంద్రభారతిలో
ఆత్మీయంగాసత్కరించింది
–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

### 7న డా. బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమురేపు తేదీ 07/03/2024 మధ్యాహ్నము 01:00 గంటలకు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ ,రోడ్ నెంబర్ 10 , బంజారా హిల్స్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు విచ్చేయుదురు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని శ్రీమతి పి విజయ రెడ్డి టి పి సి సి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గంకోరారు.

బిఆర్‌ఎస్ నేతల తీరు చూస్తుంటే

# దొంగా... దొంగా... అన్నట్లుంది

**-అక్రమ నిర్మాణదారులే ధర్నాలు చేయడం విడ్డూరం - కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ధర్నా చౌక్ గత బిఆర్‌ఎస్ ఎత్తేసినవారే ఎల్‌ఆర్‌ఎస్ ల పేరుతో ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి విమర్శించారు. ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ పిలువుమేరకు బుధవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించేవారు, నిర్మాణాల వద్ద డబ్బులు వసూలు చేసే వారే ధర్నా చేయడం దురదృాఎష్టకరమన్నారు. ధర్నా చౌక్ ఎత్తేసి ధర్నాలనే నిషేధించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ధర్నా చేస్తుంటే ప్రజలు పెదవి విరుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ధర్నాలు ఉండవు అన్న టిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చి టిఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ధర్నా చౌక్ తొలగించి ధర్నాలను నిషేధించారన్నారు. నిరసన తెలిపే వాళ్లపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలను కొనసాగించింది గత ప్రభుత్వంలో అని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే తమది రాజకీయ పార్టీ అంటూ ఇతర పార్టీ నేతలను బిఆర్‌ఎస్ లోకి తీసుకొని ఉద్యమకారులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఒక్కసారిగా పరాజయ పాలు కావడంతో బిఆర్‌ఎస్ పార్టీ ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా చేయాలని కొత్త పాట అందుకొని ధర్నాలకు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్‌ఎస్ నేతల ధర్నా సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచితంగా విమర్శలు చేస్తూ నినాదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నిరసనలు ఎవరిని కించపరిచే విధంగా ఉండకూడదని ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తెలిపారు.

# దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని దేవినగర్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లీ ఆలయ ప్రథమ వార్షి కోత్సవం సంద ర్భంగా దేవాల యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రతేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ రాంచందర్ రావు, దేవేందర్ రావు, పీ. దుర్గాప్రసాద్ రావు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్బీ కాలనీలో చింతలపల్లి అక్షయ్ ఏర్పాటు చేసిన నూతన రెస్టారెంట్ మీ పల్లె రుచులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని, వ్యాపారాన్ని దినదినాభివృాఎద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వితేష్, చింటూ రావు, మహేష్, గొల్ల సతీష్ బాబు, పోనక ప్రసాద్, సింగిరి ధనుష్, పీ దుర్గాప్రసాద్ రావు, నాయినేని ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లస్థలాలు ఇస్తాం

## హెచ్‌యుజే డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లు లేదా ఇండ్లస్థలాలు ఇస్తామని సమాచారం, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చూపించనున్నదని చెప్పారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స (హెచ్యూజే టీడబ్ల్యూజేఎఫ్) డైరీని బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్లోని తన నివాసంలో సంఘం నేతలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్యూజే కార్యవర్గానికి, సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృా ఎద్ధి కార్యక్రమాలకు జర్నలిస్టులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఇండ్లు, ఇండ్లస్థలాలు, ఇతర జర్నలిస్టుల సమస్యలను హెచ్యూజే నేతలు మంత్రి దృాఎష్టికి తీసుకుపోయారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారం ప్రాధాన్యత అంశంగా ఉందని మంత్రి చెప్పారు. జర్నలిస్టులను సీనియార్టీను బట్టి వారిని కేటగిరిలు ఏర్పాటు చేసి, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం దృాఎష్టిలో అన్ని జర్నలిస్టు సంఘాలు సమానమేనని వివరించారు. కార్యక్రమంలో హెచ్యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాధిక, రాష్ట్ర నాయకులు రామకృాఎష్ణ, హెచ్యూజే ఉపాధ్యక్షులు బి.దామోదర్, నాగవాణి, రమేష్, వీరేష్, విజయ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సాంబశివరావుపై చీటింగ్ కేసు నమోదు

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సంస్థ సొమ్మును దారి మళ్ళించిన ఘటనలో కేసు నమోదు టీవీ5 వైస్ ప్రెసిడెంట్ సాంబశివరావుపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా పనిచేస్తూ తమ సంస్థ సొమ్మును అక్రమంగా తరలించి కారు కొనుగోలు చేసి తన భార్య పేరు మీదకు మార్చుకున్నాడంటూ సంధ్య హోటల్స్ అకౌంటెంట్ ఫిర్యాదుతో ఈ బాగోతం వెలుగులోకి వచ్చింది. సంస్థ నిర్వహిస్తున్న ఆడిట్‌లో భాగంగా ఈ స్కామ్ వెలుగులోకి రావడంతో సదరు అకౌంటెంట్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. 2019 సంవత్సరంలో సంధ్య హోటల్స్ ఓ కారు కొనాలని నిశ్చయించి 9,21,000లను డీడీ నెం. 039927 ద్వారా వరుణ్ మోటర్స్ బేగంపేట వారికి పంపించారు. ఆ సమయంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా సంస్థలోకి వచ్చిన సాంబశివరావు వరుణ్ మోటర్స్ వారితో కుమ్మక్కై తప్పుడు ధృవపత్రాలు అందించి సంధ్య హోటల్స్ సంస్థను బురిడీ కొట్టించి ఆ కారు(మారుతి స్విఫ్ట్ టీఎస్ 10 ఈవీ 3443)ను తన భార్య ఇడుపులపాటి విజయదుర్గ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. తమ కంపెనీకి చెందిన డీడీని తన సొంత ప్రయోజనాలకు కంపెనీకి తెలియకుండా కారును కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ చేయించుకున్న సాంబశివరావుతో పాటు ఆయన భార్య ఇడుపులపాటి విజయదుర్గతో పాటు వరుణ్ మోటర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సంధ్య హోటల్స్ సంస్థ అకౌంటెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు నిందితులపై ఐపీసీ సెక్షన్ 406, 420 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవిలో కూడా నీటి ఎద్దడికి ఆస్కారం లేని ఏర్పాట్లు

## అధికారులకు శాసన సభ్యులు పద్మారావు గౌడ్ ఆదేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రానున్న వేసవి రోజుల్లో కూడా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంచి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తెలత్తకుండడా చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావు అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నీటి సరఫరా తీరుతెన్నులు, వేసవి కార్యాచరణపై మంగళవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో రోజుకు 25.50 ఏంజీడీల మేరకు మంచి నీటి సరఫరా జరిగేలా తాము ఏర్పాట్లు జరిపామని, వేసవి రోజుల్లో కూడా సరఫరాలో లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్లలో కలిసి సుమారుగా 195 పవర్ బోర్లను తాము ఏర్పాటు చేశామని అవి పని చేసి ప్రజలకు అందుబాటులో నిలిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిజీఎంవై కృష్ణ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో సర ఫరాలో ఏ ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని పేర్కొన్నారు. మేనేజర్లు అన్విత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ మేరకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయాలి : ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేయాలని, లేదంటే న్యాయ పోరాటం చేస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. పార్టీ పిలుపు మేరకు బుధవారం అమీర్ పేటలోని మైత్రివనం వద్ద నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద కుటుంబాలను ఇబ్బందులు పెట్టొద్దనే ఉద్దేశంతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎల్‌ఆర్‌ఎస్ జోలికి వెళ్లలేదని పేర్కొన్నారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని మరిచి ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో 25 లక్షల కుటుంబాలపై ఆర్థికభారం మోపి 20 వేల కోట్ల రూపాయల వరకు దోపిడీ చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. నాడు ఎల్‌ఆర్‌ఎస్ పై మాట్లాడిన నేటి మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్‌త చేయాలని, అప్పటి వరకు ప్రభుత్వంపై ఆందోళన కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం హెచ్ఎమ్‌డిఎ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, ఆకుల రూప, బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గతంలో ఉచితంగా ఎల్ఆర్ఎస్ ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :గత ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎల్.ఆర్.ఎస్. ని పూర్తిగా నయా పైసా ఖర్చు లేకుండా చేస్తామని బూటకపు వాగ్దానంతో ప్రజలను మభ్యపెట్టి ఈరోజు అధికారంలో రాగానే సామాన్య ప్రజలను నడ్డి విరిచే విధంగా ఎల్‌ఆర్‌ఎస్ పైన సుమారు 20వేల కోట్ల రూపాయల వసూలు చేసే విధంగా చేపడుతున్న విధివిధానాలకు వ్యతిరేకంగా ఈనాడు ప్రజల పక్షాన ప్రజల తరఫునుండి టిఆర్‌ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైంది. దానిలో బాగంగా బుధవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని జోనల్ కార్యాలయం ముందు భారస పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

సుధీర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ ఇవ్వటానికి వ్యతిరేకం కాదు కేవలం ఎలక్షన్ రాగానే బూటకపు హామీలు ఇచ్చి అమలు చేయలేని స్థితికి దిగజారి నందుకు ప్రజల తరవున పోరాటానికి సిద్ధమైంది. ఎల్.ఆర్ .ఎస్. పైన నయా పైసా తీసుకోకుండా చేసేంతవరకు టిఆర్‌ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది అని సుధీర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దయనంద్ గుప్తా,ఎగ్గే మల్లేశం నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు,అధ్యక్షురాళ్లు,పలు విభాగాల చైర్మన్లు, ధర్మకర్తలు,అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ హామీ ఇచ్చింది

- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెన్షనర్స్ జె.ఎ.సి మద్దతు పలికింది
- నాడు బిఆర్ఎస్‌తో తిరిగిన వారు నేడు తామున్నామంటూ ప్రభుత్వ పెద్దల వద్దకు రావడం హాస్యాస్పదం
- రాష్ట్ర పెన్షనర్లకు సరైన మేలు జరిగేందుకు ముందుకు సాగుతాం
- తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జె.ఎ.సి చైర్మన్ లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ శుభాకర్‌రావు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సి కార్యవర్గ సమావేశం నందు పెన్షనర్ల పెండింగ్ సమస్యలు, పెండింగ్ డి.ఎలు మంచి పి.ఆర్.సి అమలు చేస్తామని తమతమ మ్యానిఫెస్టోలో పొందుపరిచి హామీ ఇచ్చిన పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని నిర్ణయించడంతో పాటు అన్ని పార్టీల నాయకులను కలిసి తీర్మాణం ప్రతితో పాటు లేఖలు అందించడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి చైర్మన్ కె. లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ టి. శుభాకార్‌రావు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబులు తమకు వ్యక్తిగతంగా హామీ ఇవ్వడంతో పాటు వారి మ్యానిఫెస్టోలో పొందుపరిచారని, శ్రీధర్ బాబు హామీ గల వీడియో ఆ రోజుల్లో వైరల్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అక్కడక్క మారు మ్రోగుతుందన్నారు. దీనికనుగుణంగా పెన్షనర్స్ జె.ఎ.సి కాంగ్రెస్ పూర్తి హామీ ఇచ్చినందున ఆ పార్టీకే పెన్షనర్ల మద్దుతు అని పత్రిక, ప్రసాద మాధ్యమాల ముఖంగా ప్రకటిస్తు తెలంగాణలోని ప్రభుత్వ పెన్షనర్లందరినీ కాంగ్రెస్ అభ్యర్ధులకే ఓటేయ్యాలని ఆదేశించడంతో పాటు ప్రచారం చేసిందని వివరించారు. కాని ఆనాడు బీ.ఆర్.ఎస్ మంత్రులతో రాసుకు పూసుకు తిరిగే ఒకానొక పెన్షనర్ల సంఘం తెలంగాణలోనే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వేతనాలెక్కువ, పెన్షన్లు ఎక్కువ, ఎక్కువ ఫిట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని పలు సమావేశాల్లో అప్పటి బిఆర్ఎస్ మంత్రులతో చెట్టా పట్టాలు వేసుకొని తెలుపుతూ వచ్చిన ఆ సంఘ నాయకులు మేము ఏ పార్టీకి మద్దతు తెలుపము అని ఆనాడు పత్రికా ప్రకటనలు ఇచ్చిన ఒక పెన్షనర్ల సంఘం ఇప్పుడు కొన్ని చిన్నచిన్న సంఘాలను వెంటేసుకొని సమన్వయ కమిటి పేరుతో నూతన ప్రభుత్వంలోని మంత్రులను, ముఖ్యమంత్రిని కలుస్తూ డి.ఎ.లు ఇవ్వండి మంచి పి.ఆర్.సి ఇవ్వండి అని కోరుతుండడం హాస్యాస్పదంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇలాంటి కుయుక్తులతో ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను ఆకర్షించలేరని, పెన్షనర్ల హక్కులు, సమస్యల పరిష్కారం సాధించలేరని ఆ సంఘాల నాయకులు తెలుసుకోవాలని ఈసందర్భంగా వారు సూచించారు. కేవలం పెన్షనర్ల జె.ఎ.సి సంఘం అన్ని విధాల 33 జిల్లాల నాయకుల అండదండలతో రాష్ట్ర పెన్షనర్లకు సరైన మేలు జరిగే విధంగా ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సి చైర్మన్ కె. లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ టి. శుభాకర్‌రావులు ప్రతికా ప్రకటనలో తెలిపారు.

# వనస్థలిలో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా

- చేనేత వస్త్రాలను ఆదిరిద్దాం - కార్మికులకు పని కల్పిద్దాం
- ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కమ్ ఎగ్జిబిషన్ వినియోగదారులను ఆకట్టుకుంటుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి కళాకారులు తయారు చేసిన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వనస్థలిపురం, హయత్‌నగర్, హస్తినాపురం ప్రాంతాల నుంచి వినియోగదారులు మేళాను సందర్శించి తమకిష్టమైన, తమకు నప్పిన వాటిని కొనుగోలు చేస్తు సందడి చేస్తున్నారు. అందానికి, ఆరోగ్యానికి, హుందాతనానికి ప్రతీకగా నిలిచే చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు పని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. చేనేత వస్త్రాలను ఆదరించడంలో వనస్థలి వాసులు ముందు వరుసలో ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ప్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలియజేశారు.

# ప్రేక్షకులను ఆకట్టుకున్న మన్యంకొండ హనుమాన్ దాసు నాటకం

- బ్రహ్మోత్సవాలలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు
- సీనియర్ కళాకారులతో ప్రదర్శనలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మన్యంకొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో 'మన్యంకొండ హనుమాన్ దాసు' అనే పౌరాణిక చారిత్రక పద్య నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. పల్లేటి కులశేఖర్ రచించిన ఈ కథనానికి గుంపుల సుదర్శన్ దర్శకత్వం వహించారు. ఈ నాటకం ప్రేక్షకులను ఆలోచింపజేయడంతోపాటు చరిత్రను తెలుసుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ నాటకంలో రాష్ట్ర ఉత్తమ నంది అవార్డులు అందుకున్న నటీనటులు పాల్గొనడం విశేషం. ఈ నాటకంలో బాబురాజు వెంకటేశ్వరునిగా, సుదర్శన్ హనుమద్దాసుడిగా, సురభి వెంగమాంబ కృాఎష్ణమాంబగా, టి రాము హాస్యనటుడిగా, నారాయణస్వామి వెంకయ్యగా వారి వారి పాత్రలకు జీవం పోశారు. కళాకారుల కళా నైపుణ్యానికి ప్రేక్షకులు మంత్రముద్ధులైనారు. కళాకారుల స్పష్టమైన పద్యాల గానానికి ప్రేక్షకులు తమ కరతాల ధ్వనులతో అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త మధుసూదన్, ఆలయ అర్చకులు నటీనటులను ఘనంగా సన్మానించి, తమ వంతు సహాయ సహకారాలు అందించారు.

## మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైన కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 8 శుక్రవారము రోజున మహా శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని దేవస్థానములోని ★(3) శివాలయములలో ఉ.6.00 గం.ల నుండి ప్రత్యేక రుదభ్రిషేకములు, అర్చనలు★ నిర్వహించబడును. రా.10.30 ని.లకు లింగోద్భవ కాలములో మహన్యాస రుదభ్రిషేకము,రాత్ర 1.30 ని.లకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము నిర్వహించబడును.ఈ సందర్భంగా దేవస్థానమును సందర్శించు అశేష భక్త జనావళికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చలువ పందిర్లు వేసి మంచినీటి సౌకర్యము తో పాటు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ , చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ప్రకటనలో తెలిపారు.



మన్యం కొండ వెంకటేశ్వర స్వామి బ్రాహ్మత్సవాల సందర్భంగా పౌరాణిక పద్యానాటకం ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృాఎతిక సంస్థ సౌజన్యం తో పాలమూరు కల విపంచి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన చేశారు. పౌరాణిక చారిత్రాత్మక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కాలంలో నాటకాలను ప్రదర్శించడం, వాటికి ఆదరణ పొదడం ఎంతగనో హర్షానీయమని నిర్వాహకులు అన్నారు. నాటకాన్ని నంది అవార్డు గ్రహీతలు పాత్ర దారులుగా వారి నటనతో అందరిని ఆకట్టుకున్నారు. పల్లెటి కులాశేఖర్ రచించిన తెరు బజారు కు గుంపల సుదర్శన్ దర్శకత్వం వహించారు. నాటకంలో వెంకటేశ్వర స్వామిగా బాబు రాజు, హనుమా దాసుగా సుదర్శన్, కృాఎష్ణమాంబగా సురబి వెంగమాంబ, హాస్య నటుడుగా రాజు, వెంకయ్య గరుడ అవార్డు గ్రహిత నారాయణ స్వామి లు పోషించి మెప్పించారు. కార్యక్రమం లో ఆలయ వంశ పర ధర్మకర్తలు అలహారి మధుసూదన్, ఆలయ ఈవో , వేద పండితులు పాల్గొని నటులను సత్కరించారు.

## రాంసింగ్‌పురా చౌరస్తాలోగల అన్నపూర్ణ టెంపుల్ స్థలంను సందర్శించిన దేవాదాయ-రెవెన్యూ శాఖ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ రాంసింగ్‌పురా చౌరస్తాలోగల శ్రీఅన్నపూర్ణ దేవాలయంకు సంబంధించిన స్థలంలో అక్రమంగా వెలిసిన కట్టడాలను బుధవారం దేవాదాయ శాఖ డిప్యూటీ కలెక్టరు అనితా,తహసిల్దార్ విజయలక్ష్మి,ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సరిప్రగడ జ్యోతి,ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సురేఖ,ఆసిఫ్‌నగర్ మండల ఆర్.ఐ. సురేష్‌లు సందర్శించి,అక్కడి కట్టడాలను పూర్తిగా పరిశీలించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు కొనసాగడంపట్ల వారు తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు.

# బివైఎస్‌టి ఆధ్వర్యంలో ముగిసిన మహిళా పారిశ్రామికవేత్తల వర్క్ షాప్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతదేశ అభివృఎద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల ప్రభావం అనే అంశంపై బేగంపేటలో స్థాపించిన ప్రముఖ ఎన్జీవో సంస్థ అయిన భారతీయ యువశక్తి ట్రస్ట్ (బి వై ఎస్ టి) ఆధ్వర్యంలో వర్క్ షాప్ ను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల సీఈసీ డిపార్ట్మెంట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వర్క్ షాప్ లో బి వై ఎస్ టి స్ట్రాటజీ కమిటీ చైర్మన్ ధనరాజ్ తిరుమల అధ్యక్షతన పలువురు ప్రముఖులు మాట్లాడారు. బి వై ఎస్ టి హైదరాబాద్ చాప్టర్ హెడ్ కే పార్వతి, రమేష్ లక్ష్మణ్ రంగారెడ్డి జిల్లా జనశిక్ష సంస్థాన్ డైరెక్టర్ ఎం రామ్మోహనప్రు, ఓల్డ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, చార్టెడ్ అకౌంటెంట్ వివిఆర్ మాధురి ,ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి శ్రీనివాస్, సిహెచ్ సరితలు మాట్లాడుతూ... బి వై ఎస్ టి ,ఎం ఓ యు ల కింద వివిధ బ్యాంకుల నుండి సహాయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా యువకుల వివిధ యూనిట్లు స్థాపించుకొని, ఆర్థిక అభివృఎద్ధి సాధిస్తున్నారు అన్నారు స్క్రీన్ పై బి వై ఎస్ టి హైదరాబాద్ కార్యకలాపాలను ప్రదర్శిస్తూ మరింతగా విశదీకరించారు దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, వినియోగించుకుంటున్న యువతను అభినందించారు. వ్యాపార యూనిట్లు



అనుసరించాల్సిన వివిధ చట్టబద్ధమైన అవసరాలకు సంబంధించిన సమస్యలను సైతం వివరించారు .యు హావ్ ఏ డ్రీమ్ ... వుయ్ హావ్ ఎ స్కీమ్ అనే ట్యాగ్ లైన్ తో మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందించడంలో బ్యాంకు యొక్క వివిధ కార్యకలాపాలను కూడా వక్తలు ఈ శిక్షణ శిబిరంలో పేర్కొన్నారు. చివరగా నీలా మోహిత్రా వచ్చిన అతిథులకు మహిళా పారిశ్రామికవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. దాదావుగా వందమందికి పైగా ఉత్సాహపరితమైన యువ పారిశ్రామివేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో జరగనున్నక్రైస్తవ ప్రార్థన సమావేశానికి తరలిరండి

## అఖిలభారత క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు ఎం సాల్మన్ రాజు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పంజాబ్ కు చెందిన బజేందర్ సింగ్ ఆధ్వర్యంలో నేడు ఎల్బీ స్టేడియంలో క్రైస్తవ ప్రార్థన సమావేశం నిర్వహిస్తున్నామని అఖిలభారత క్రిస్టియన్ ఐకాసాధ్యక్షులు ఎం సాల్మన్ రాజు వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రైస్తవులు, క్రైస్తవేతర బిడ్డలు దేవుని సన్నిధిలో ప్రార్థన చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. దాదావు లక్ష మంది పాల్గొంటున్న ఈ క్రైస్తవ ప్రార్థన సమావేశంలో బిషప్ భజేందర్ సింగ్ వ్యాధిగ్రస్తులను, కుంటి ,గుడ్డి, మూగవారిని తమ బాధల నుంచి విముక్తి కలిగించటం లోను ,తన వాక్యాలతో స్వస్థత పరుస్తారని చెప్పారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాదు నగరంలో గొప్ప క్రైస్తవ ప్రార్థన సమావేశం నిర్వహించడం తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. అద్భుతాలు , ప్రార్థనలు జరిగే ఈ సమావేశానికి లక్షలాదిగా తరలివస్తున్న వారికి ఉచిత భోజనం అందజేస్తున్నామన్నారు. ప్రార్థనచే వునీతమైన అభిషేక తైలాన్ని క్రైస్తవ బంధువులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పంజాబ్ ,చండీగఢ్ ప్రాంతాల నుంచి తరలివస్తున్న క్రైస్తవ పరిచారకులతో ప్రార్థన సమావేశం క్రీస్తు ఆరాధనలతో ప్రతిధ్వనించనున్నదని వెల్లడించారు. నేడు మధ్యాహ్నము నుంచి ప్రారంభమయ్యే ప్రార్థన సమావేశానికి తరలి వచ్చేందుకు నగరం నలుమూలలనుంచి వాహన సదుపాయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎలీషా జాకబ్, బిషప్, లెనార్డ్ మీగర్ ,ఇజ్రాయిల్ ,జస్వల్ మెస్సి ,ఆనంద్ ,లియో తదితరులు పాల్గొన్నారు.

# కోటి ప్లస్ క్లెయిమ్‌లను సెటిల్ చేసి ఆరోగ్య బీమా సంస్థలలో మొదటి స్థానంలో నిలిచిన స్టార్ హెల్త్,

## రూ.44,000+ కోట్ల విలువైన క్లెయిమ్‌లను అందించింది,

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశవు అతి పెద్ద రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ,స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్), 2006లో ప్రారంభమైన ప్పటి నుంచి 1కోటికి పైగా క్లెయిమ్లను పరిష్కరించిన మైలురాయిని చేరుకున్న మొదటి స్వతంత్రఆరోగ్య బీమా కంపెనీగా నిలిచింది. ఈ అవధిలో కంపెనీ దేశవ్యాప్తంగా నగదు రహిత, రీయింబర్స్మెంట్ క్లెయిమ్లను కవర్ చేస్తూ, రూ.44,000+ కోట్లకు క్లెయిమ్ చెల్లింవులను వితరణ చేసింది. వినియోగదారులకు కంపెనీ ఇస్తున్న ప్రాధాన్యత కు,వినియోగదారులు కంపెనీపై ఉంచిననమ్మకాన్ని ఈ మైలురాయి ప్రతిబింబిస్తుంది. భారతదేశ వ్యాప్తంగా కంపెనీ 877 శాఖలలో ఉనికిని కలిగి ఉండగా,ఎక్కువ క్లెయిమ్లు మహారాష్ట్రకు సంబంధించినవి కాగా,తదుపరి స్థానాలలో తమిళనాడు,కేరళ,కర్ణాటక, ఢిల్లీ ఉన్నాయి. ఈ వ్యవధిలో పరిష్కరించిన క్లెయిమ్లలో 14% సీనియర్ సిటిజన్లకు, 61% ఇతర పెద్దలకు మరియు మొత్తం క్లెయిమ్లలో 25% పిల్లలకు చెల్లించారు.ఈ గణాంకాలు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అన్ని వయసుల వినియోగదారుల విస్తృఎత శ్రేణిని చాటి చెబుతుంది. జీవితంలోని ప్రతి దశలో ఆరోగ్య బీమా కవరేజ్ ప్రాముఖ్యత గురించి స్పష్టమైన సందేశాన్ని తెలియజేస్తుంది. ఆరోగ్య బీమా నేడు ప్రాథమిక అవసరంగా మారుతోంది. జ్వరం, అంటు వ్యాధులు క్లెయిమ్లకు ప్రముఖ కారణాలు కాగా చెల్లించిన మొత్తం క్లెయిమ్లలో ఇవి 20% ఉన్నాయి.జనరల్ మెడిసిన్,గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఆర్థోపెడిక్స్లు సంబంధించిన క్లెయిమ్లు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. వేగవంతమైన వైద్య వురోగతులతో, రోగులు 2008 నుంచి ఆసుపత్రులలో ఉంటూ చికిత్స పొందే సగటు నిడివిని 20% వరకు తగ్గించారు. అయినప్పటికీ, సగటు క్లెయిమ్ల పరిమాణం నాలుగు రెట్లు పెరిగింది. ఇది గణనీయమైన వైద్య ద్రవ్యోల్బణం, చికిత్సలకు, వైద్య పరికరాలకు పెరిగిన ధరలను సూచిస్తుంది. మార్కెట్ ఆధిపత్యం జనవరి 2024 నాటికి, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భారతదేశంలో రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 33%తో అతిపెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ బీమా సంస్థ 6.84 లక్షల ఏజెంట్ల బలమైన పంపిణీ నెట్వర్క్ ను కలిగి ఉండగా,ఇది బీమా రంగంలో అతిపెద్దది. కంపెనీ తన ఉత్పత్తులను డిజిటల్, డైరెక్ట్ సేల్స్, కార్పొరేట్ రిలేషన్స్,బకర్లు, బ్యాంకులు ఆల్టర్నేట్ ఛానెల్స్ వంటి పలు మార్గాలలో వినియోగదారు లకు అందిస్తోంది.పంపిణీ నెట్వర్క్లో కమాండింగ్ ఉనికి కంపెనీకి పోటీ ప్రయోజనాన్ని అందిస్తోంది. ఈ చారిత్రాత్మక మైలురాయిపై స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ ఆనంద్ రాయ్ మాట్లాడుతూ,అతి చిన్న స్టార్టప్ ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రారంభమై భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర ఆరోగ్య బీమా సంస్థగా అవతరించిన ప్రయాణం సంతోషాన్నిస్తుంది. ఈ మైలురాయిని చేరుకోవడం మా విలువైన వినియోగదారుల పట్ల మా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. వారు ఇష్టపడే ఆరోగ్య బీమా భాగస్వామిగా మా స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నామని తెలిపారు.స్టార్ హెల్త్లో, మేము భారతదేశ వ్యాప్తంగా మధ్య తరహా-ఆదాయ వర్గాలకు చెందిన కుటుంబాల వైపు మేము దృఎష్టి సారిస్తున్నాము. ఎందుకంటే, ఈ విభాగానికి ఆరోగ్య బీమా చాలా అవసరం. ప్రివెంటివ్ ఆరోగ్య సంరక్షణ, వెల్నెస్ సేవల ద్వారా మా వినియోగదారులకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంపై మేము దృఎష్టి సారించాము. మా బలమైన డేటా అనలిటిక్స్ను ఉపయోగించుకోవడం ద్వారా, మేము మా

STAR Health Insurance
Personal & Caring
The Health Insurance Specialist

వినియోగదారుల అభివృఎద్ధి చెందుతున్న అవసరాలను గమనించి, చురుకుగా ప్రతిస్పందిస్తున్నామని రాయ్ పేర్కొన్నారు. మా వినియోగదారుల క్లెయిమ్లలో 70% కన్నా ఎక్కువ 14200+ ఎంప్యానెల్డ్ హాస్పిటల్స్ కంపెనీకి ఉన్న దృఎఢమైన నెట్వర్క్ ద్వారా పరిష్కరించారు. స్పెషలైజేషన్ల నుంచి 580+ వైద్య నివుణులతో కూడిన క్లెయిమ్ సెటిల్మెంట్ బృఎందాన్ని కంపెనీ కలిగి ఉంది. వినియోగదారులకు తన నిబద్ధతతో, కంపెనీ 2-3 గంటల్లోనే ఎక్కువ శాతం నగదు రహిత క్లెయిమ్ లను పరిష్కరించింది .ఇన్క్లూజన్ ,వైవిధ్యాల ప్రయత్నాలను మరింత విస్తరిస్తూ,స్టార్ హెల్త్ తన క్లెయిమ్ ల బృఎందంలో 58% పైగా మహిళలను నియమించుకుంది.కంపెనీ 247 కస్టమర్ కాంటాక్ట్ సెంటర్ను కలిగి ఉంది. ఇది వినియోగదారుల పాలసీ,క్లెయిమ్లకు సంబంధించిన సేవల గురించి మాతో మాట్లాడేం దుకు అవకాశం కల్పిస్తుంది. మోసవూరిత క్లెయిమ్ లను తగ్గించేందుకు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏఐ-సహాయక ప్రక్రియను స్వీకరించింది.



# విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలి

## పదవతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, జామెట్రి బాక్సులు అందజేసిన పన్యాల జైపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని యూత్ కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు పన్యాల జైపాల్‌రెడ్డి సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట, ఎల్బీనగర్, నాగోల్ ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్షా ప్యాడ్స్, జామెట్రి బాక్సులు పంపిణీ చేశారు. టీం యం.ఆర్.ఆర్ నుంచి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశామని, పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి పది వేల రూపాయలు బహుమ తిగా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాయిరాం, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహిపాల్‌రెడ్డి, యుగేందర్, సంపత్‌రెడ్డి తదితరులుల పాల్గొన్నారు.

# కంటోన్‌మెంట్ బొల్లారంలో డైట్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారంలో డైట్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డైట్ కాలేజీ అకాడమి బ్లాక్ నిర్మాణంకోసం రూ.4కోట్ల వ్యయంతో నిర్మించడం జరిగిందని,దేశ పౌరులను విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కేంద్రంగా ఈ అకాడమీ భాసిల్లుతుందన్నారు. ఇది టీచర్ల శిక్షణ నిర్వహణ కేంద్రంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు వైస్ చైర్మన్ రాష్ట్ర మంత్రికి విన్నవించారు. అందుకు ఆయన వెంటనే స్పందించి, ఏలాంటి సమస్యలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని త్వరలో హైదరాబాద్ నగరంలో వేసవి కాలంలో ఏక్కడ ఇబ్బందులు కలుగకుండా త్వరలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి తగిన హామీ ఇచ్చారు.

# ఏసిపికి ఘనంగా వీడ్కోలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మహంకాళి ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ కు ఎన్నికల కోడ్ నేపధ్యంలో స్థాన చలనం కల్పిస్తూ పోలీస్ అకాడమీకి ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ సందర్భంగా మహంకాళి డివిజన్ లోని పోలీస్ సిబ్బంది రవీందర్ యాదవ్ కు ఘనంగా సన్మానం చేయడంతో పాటు వూల వర్షం కురిపించి వీడ్కోలు పలికారు. నేర నియంత్రణలో కటినమె కాకుండా కారుణ్యంలోనూ వారు ఆదర్శమని వారి హయాంలో జరిగిన కొన్ని సంఘటనలను పోలీసులు గుర్తు చేసుకున్నారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్స్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ల పోస్టుల లొల్లి

## పదోన్నతిని కల్పించకుండానే పేరుకుమాత్రమే జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు....

## జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్న నేటికి జిల్లా కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏ.డి.పోస్టులు హుళక్కే

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్లుగా పూర్తిస్థాయిలో పదోన్నతి కల్పించకుండా,కేవలం తమ అవసరాలను తీర్చుకోడానికే ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారినే,తాత్కలికంగా ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా నియమించి చేతులుదులుపుకుంది తప్పా,కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేటికి వారు ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా వ్యవహారిస్తున్నారు. నాటి ఇన్‌స్పెక్టర్ల కేవలం ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్ల పోస్టునుచూసి మురిసిపోవడంతప్పా,వీరిని పూర్తిస్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా పదోన్నతిని కల్పించేవిధంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకున్న పాపానపోవడంలేదు. దీంతో ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లు గత్యంతరం లేక,తమకు తాత్కలికంగా అప్పగించిన విధులనే చేపట్టి విధులను నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలోనున్న బి.ఆర్.ఎస్. ప్రభుత్వం హాయంలో బి.ఆర్.ఎస్. పార్టీ ముసుగులోనున్న కొందరు ప్రజా ప్రతినిధులు,బడా నేతలు ప్రభుత్వ స్థలాలను,మిగులు,లవాణి పట్టా వంటి స్థలాలన్ని అప్పటి ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారి దృష్టిని మళ్ళించేందుకు, వారిని ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులతో సరిపెట్టి,తమకు కావల్సిన స్థలాలకు సంబంధించిన అన్ని పనులను తీసుకున్నట్లు స్థానిక ప్రజల్లో,వివిధ స్వచ్ఛంధ సంస్థలనుంచి అప్పట్లో తీవ్ర విమర్శలు వినవచ్చాయి. నాటి బి.ఆర్.ఎస్.ప్రభుత్వం 2016లో అక్టోబరు,11న తెలంగాణ రాష్ట్రాన్ని ముచ్చటగా 33 జిల్లాలుగా విభజించి,అన్ని జిల్లా హెడ్ క్వార్టర్లకు జిల్లా కలెక్టరేట్‌లకు శ్రీకారంచుట్టింది. అంతేగాక ప్రతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఓ జిల్లా కలెక్టర్,ఓ అదనపు కలెక్టర్‌లనుకూడ నియమించింది. జిల్లా కలెక్టరేట్‌కు అనుసంధానంగా జిల్లా పరిపాలనలో అన్ని రకాల భూములకు సంబంధించిన విషయాల్లో సర్వే ల్యాండ్ రికార్డ్సు ఎంతో కీలక పాత్రను పోషిస్తుంది. జిల్లాలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్న జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంకు అప్పట్లో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పోస్టును భర్తీ చేసేందుకుగాను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారినే,జిల్లాలకు ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా అఘమేఘాలమీద అప్పటి ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేసింది. నాటి ఇన్‌స్పెక్టర్లే తాత్కలికంగా జిల్లాల్లో నేటికి నామమాత్రంగా అసిస్టెంట్ డైరెక్టర్లుగా వ్యవహారిస్తున్నారు. ఏ ప్రభుత్వం అయిన ఓ అధికారికి పదోన్నతి కల్పించేటప్పుడు,వారికి లిఖిత పూర్వకంగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయాలి. కొత్త జిల్లాలు ఏర్పడి ఏడు ఏళ్ళు అవుతున్నా నేటికి వారికి పూర్తిస్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్ పదవి పదోన్నతికి సంబంధించిన ఆదేశాలకు ఏమాత్రం నోచుకోలేని దుస్థితి నెలకుంది. అదే ఇతర ప్రభుత్వ శాఖల్లోమాత్రం పదోన్నతులు యధాతధంగా వస్తున్నాయి. కాని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సులోమాత్రం అందుకు భిన్నంగా పరిస్థితి నెలకుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఏవరివారే సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా సర్వే అధికారులుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా బోర్డుల నుకూడ పెట్టుకుంటున్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ పోస్టు ఉండేది. ప్రస్తుతం ఈ పోస్టును నారాయణగూడలోని ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ కమీషనర్ కార్యాలయానికి తరలించారు. రాష్ట్ర రాజధాని జిల్లా అయిన హైదరాబాద్ జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ పోస్టు ఎంతో అవసరం ఉన్నప్పటికి,అట్టి పోస్టునుకూడ బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ కమీషనర్ కార్యాలయానికి తరలించడం ఎంతవరకు సమంజసమనే విమర్శలు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగుల్లో నెలకుంటున్నాయి. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌లో నెలకున్న సందిగ్ధతకు అడ్డుకట్ట వేసేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చొరవ తీసుకుంటుందా! అనేది గత మూడు నెలలనుంచి తీవ్ర చర్చానీయాంశంగా మారింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంమీద పదోన్నతులకు నోచుకోని ఇన్‌స్పెక్టర్లకు పూర్తిస్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించి,ఆదుకుంటుందన్న గొప్ప ఆశతో ఇన్‌స్పెక్టర్లు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంకోసం ఏదురుచూస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తూ ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా కొత్త జిల్లాల్లోని కలెక్టరేట్‌లలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్లకు పూర్తి స్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతులు కల్పించి,వారిని ఆదుకోవల్సిన బాధ్యత నూతన కాంగ్రెస్ ప్రభుత్వంమీద ఉంది. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి నిర్ణయం తీసుకుని,ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లకు తగిన న్యాయం చేస్తోందో వేచిచూడాలి.!

# తెలంగాణ విధ్వంస కారులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు : బండి రమేష్.



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత తొమ్మిదిన్నర ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించడంతోపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిన బిఆర్ఎస్ వ్యవహార శైలికి ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం తెలిపిన విషయం బిఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని హితువు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలు గ్యారెంటీలను అమలు చేస్తూ 100 రోజుల పాలనలోనే ప్రజల మండల పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయాలన్న ధోరణితో బిఆర్ఎస్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో విషయంలో ప్రజలకు న్యాయం చేయలేని కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్న అక్కసుతో ధర్నాలు చేస్తూ ప్రజలను మరోసారి పార్లమెంటు ఎన్నికల్లో తప్పు దోవ పట్టించాలని, చూస్తున్నారని ప్రజలు బిఆర్ఎస్ నమ్మే పరిస్థితిలో లేరని బండి రమేష్ అన్నారు. ధర్నా చౌక్ తొలగించి ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు నిరసనలు తెలిపిన ఉద్యమకారులపై అక్రమ కేసులు నమోదు చేయించిన ఘనత బిఆర్ఎస్ కు దక్కుతుందన్నారు. అందిన కాడికి ప్రభుత్వ ప్రజా ఆస్తులను కొల్లగొట్టి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం ప్రజలకు తెలుసన్నారు.కూకట్ పల్లి ప్రాంతంలో చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడంతో పాటు అక్రమ నిర్మాణం ప్రోత్సహించి కోట్లు దండుకున్న బిఆర్ఎస్ నాయకులు ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేయడం తగదన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పై అసభ్యంగా మాట్లాడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు చేస్తామని బండి రమేష్ తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజాపాలనను గౌరవం లేక బిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వేసవి కాలంలో నీటి ఏద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాల్లో ముంపు లేకుండా ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,విద్యుత్‌కు ఏలాంటి అంతరాయం లేకుండా తగిన జాగ్రత్తు తీఉకోవాలని,నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా సమన్వయంతో వ్యవహారించాలని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. బుధవారం సచివాలయంలోగల మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమీక్షా సమావేశంలో బల్దియాతోపాటు హైదరాబాద్ జిల్లాకి సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వేసవి కాలంలో నగర ప్రజలకు తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కృష్ణా,గోదావరి బ్యారేజీల్లో ఉన్న నీటి లెవెల్స్‌పై ఏప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని,2017 తరువాత ఈ సంవత్సరంలోనే కొంత వర్షాభావం పరిస్థితులు ఏర్పడినప్పటికి నగరానికి తాగు నీటికి ఏక్కడ ఇబ్బందులులేవని అధికారులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వేసవి కాలంతోపాటు రానున్న రంజాన్ నెలను దృష్టిలో పెట్టుకుని వాటర్ ట్యాంకర్లు 24 గంటలు తిరగడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని అధికారులను సూచించారు. మోటార్లు 24 గంటలు నడిచేలా పవర్ కట్ లేకుండా చూసుకోవాలని,మోటార్లు సంబంధించి ఉన్న ఏమైనా ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి పెట్టుకుని వాటర్ ట్యాంకర్లు 24 గంటలు తిరగడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి వర్షా కాలంలో ముంపు ప్రాంతాలు ఉండకుండా ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా ఇప్పటినుంచే తగిన చర్యలు చేపట్టాలని బల్దియా అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. గతంలో వర్షాలకు మునిగిపోయిన కాలనీలో గుర్తించి, అక్కడ తీసుకోవల్సిన వాటిపై అధికారులను అడిగితెలుసుకున్నారు. నాళాల్లో సీల్ట్‌ను తొలగించాలని, సీల్ట్ ఉండడంవల్ల వరదనీరు పైకి వచ్చి,కాలనీలు మునిగిపోయే అకాశం ఉందన్నారు. గతంలో రాజ్‌భవన్‌వద్ద భారీ వర్షానికి నీళ్లు నిలిచిపోయేదని, అక్కడ నీళ్లు ఆగకుండా ఏలాంటి చర్యలు చేపట్టారని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా బల్దియా,ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకోవాలని,ఏక్కడైనా అవసరమైన చోట తాను ఇన్‌ఛార్జీ మంత్రిగా ఉనన ఫండ్సనుంచి నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని,వాటిని గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,జాయింట్ మెట్రోపాలిటన కమీషనర్ అమ్రాపాలి,జలమండలి కమీషనర్ సుదర్శన్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిక్ విలేజ్‌లో మడ్ ఫోర్డ్ ధోభిఘాట్ ఫేజ్-2లో మాడర్న్ మెకనైజ్డ్ లాండ్రి యూనిట్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్‌లో మడ్‌ఫోర్డ్ దోభిఘాట్ ఫేజ్-2లో మోడర్న్ మెకనైజ్డ్ ల్యాండ్రి యూనిట్‌ను రాష్ట్ర రవాణా,బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టితోకల్సి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే శంకర్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఏమ్మెల్సీ బసరరాజు సారయ్య, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ వెన్నెల గద్దర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దోభిఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవల్సిన అవసరం ఎంతో ఉందన్నారను. మనలో మనకు ఐక్యత వచ్చి సంఘ జీవులుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంచేసినప్పుడే ప్రభుత్వాలు స్పందిస్తాయన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం పార్టీలో 30 సంవత్సరాలుగా ఉండడం మంత్రిని చేశారని, తనను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌గారు తనను హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రిగా నియమించారన్నారు. కుల వృత్తులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మారాలని, బలహీన వర్గాల శాఖ తరపున 119 మంది ఏమ్మెల్యేలు,మండలి సభ్యులు,లోక్‌సభ,రాజ్యసభ సభ్యుల నిధులతో ఒక్కోరు ఒక్కో మండలంలో దోభిఘాట్‌ను నిర్మించాలని,ప్రకృతిలో వచ్చే కల్లుని పెద్ద పెద్ద హోటల్‌లో అమ్మేలా చేయాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు మంగలి షాపులు,ఇతర కుల వృత్తులు మోడర్న్‌గా మారాలి,ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు,రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లు ప్రభుత్వంను ఇస్తుందని,ఏవరు కనెక్షన్లు కట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చామని,ఖజానా ఖాళీ అయిందని,ఆ గల్లా నిండాలంటే సమయం పడుతుందన్నారు. రూ.500లకే గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని,ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని,బలహీన వర్గాల ఉన్నతికి కుల,గణన తీర్మానాన్ని శాసన సభలో ప్రవేశపెట్టామన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రి మూడు రోజుల ఇన్‌డక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సూపరింటెండెంట్ డా బి నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలో ఈనెల 6వ తేదినుంచి 8వ తేదివరకు మూడు రోజుల ఇన్‌డక్షన్ ప్రోగ్రామ్‌ను బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగ్ కేర్‌కు సంబంధించి వారు చేపట్టే విధులు,షిఫ్ట్‌లింగ్ డ్యూటీలు,మోటివేషన్ గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అదనపు సూపరింటెండెంట్ డా. బి. త్రివేణితో కొత్తగా విధుల్లో చేరిన నర్సులు పాల్గొన్నారు.

